# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 322 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | మంగళవారం 24 మార్చి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 322 24-03-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## పశ్చిమాసియా సంక్షోభంతో
# భారత్‌కు ఊహించని సవాళ్లు..

**ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ :** పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం కారణంగా భారత్ ఊహించని సవాళ్లను ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోమవారం లోక్‌సభలో వెల్లడించారు. ఈ యుద్ధం గల్ఫ్ దేశాల్లోని భారతీయులపై, దేశ వాణిజ్యంపై, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ సంక్షోభంపై విదేశాంగ మంత్రి జైశంకర్,

- తరువాయి 2లో..



## నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు
# అనిపించుకున్నారు..
**కేంద్రమంత్రి కుమారస్వామి**




**అనకాపల్లి/పాయకరావు పేట, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి తెరలేచింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వద్ద ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఏర్పాటు చేయనున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో, దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా ఇది రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**చంద్రబాబు పాలన అద్వితీయం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, అపారమైన పరిపాలనా అనుభవం, పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రగతిశీల, పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా నిలిచింది.

- తరువాయి 2లో..

## చంద్రబాబు అనే నేను చెబుతున్నా
## దేశంలో పరిశ్రమలకు
# ఏపీనే బెస్ట్ ప్లేస్



- స్టీల్ ప్లాంట్‌కు ఫౌండేషన్ కాదు... స్టీల్ సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం
- దేశ ఉక్కు అవసరాలు తీర్చేలా ఏపీ అభివృద్ధి సాధిస్తోంది
- ఉత్తరాంధ్రకు ఊపు తెచ్చే ప్రాజెక్ట్... రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించే ప్రాజెక్ట్
- రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడి... 1 లక్షకుపైగా ఉద్యోగాలు
- రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు
- ఏఎంఎన్ఎస్ ఇండియా ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అనకాపల్లి/పాయకరావు పేట, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** అనకాపల్లిలో జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్‌కు మాత్రమే కాదని... స్టీల్ సిటీ నిర్మాణం కోసమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏపీకి రావడం చాలా మంచి పరిణామమని.. అనకాపల్లి, ఉత్తరాంధ్ర ప్రాంతంతో పాటు

- తరువాయి 2లో..






## ఇరాన్‌తో యుద్ధాన్ని
# తాత్కాలికంగా ఆపేస్తున్నాం
**డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన**



పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు. "గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను

- తరువాయి 2లో..

# ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు..
**చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు: ఇరాన్ ప్రకటన**



అమెరికా, ఇరాన్ మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. ఇరాన్‌పై సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగా, ఆ ప్రకటనను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ట్రంప్‌తో తాము ఎలాంటి చర్చలూ జరపలేదని, తమ హెచ్చరికలతోనే ఆయన వెనక్కి తగ్గారని స్పష్టం చేసింది. చమురు ధరల తగ్గింపు కోసమే ఈ నాటకాలు అని విమర్శించింది. యుద్ధ నివారణ కోసం గల్ఫ్ దేశాలు చొరవ తీసుకున్నాయని, అయితే తాము చర్చల ప్రతిపాదను తిరస్కరించామని ఇరాన్ స్పష్టం చేసింది. అసలు చొరవ తీసుకోవాల్సింది,

- తరువాయి 2లో..

## గ్యాస్ సంక్షోభానికి చెక్...
# ఎల్పీజీకి బదులు పీఎన్జీ!..

- శ్రీకాకుళం-కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణకు చర్యలు
- సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు



**అమరావతి, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ప్రస్తుతం ఎల్పీజీ గ్యాస్ సరఫరా సమస్యను ఎదుర్కోవడానికి ప్రత్యామ్నాయ ఇంధనాల వైపు మళ్లడమే సరైన పరిష్కారమని

- తరువాయి 2లో..



## పాలన బలంగా ఉంటేనే...
# పెట్టుబడులు బలంగా వస్తాయి

- గత ప్రభుత్వంలో వచ్చిన పెట్టుబడులు వెనక్కి పోయాయి..
- కూటమి పాలనలో పెట్టుబడులు రాష్ట్రాన్ని వెతుక్కుంటూ వస్తున్నాయి
- ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్ తో ఉత్తరాంధ్ర దశ దిశ మారిపోనున్నాయి
- అనకాపల్లిలో ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్







**అనకాపల్లి/పాయకరావు పేట, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** 'గత ప్రభుత్వంలో రాష్ట్రంలోకి వచ్చిన పెట్టుబడులు వెనక్కి వెళ్లిపోయాయి. ఇప్పుడు పెట్టుబడులు రాష్ట్రాన్ని వెతుక్కుంటూ వస్తున్నాయి. గత ఎన్నికల్లో నేను కోరుకున్న కూటమి నేడు ఉత్తరాంధ్ర ప్రాంతంలో లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయి పెట్టుబడులు రావడానికి కారణమయ్యింద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

- తరువాయి 2లో..

## ఆ 30 నిమిషాల జూమ్ కాల్..
# ఏపీ తలరాతనే మార్చేసింది

- **నారా లోకేశ్**



**అనకాపల్లి/పాయకరావు పేట, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా రాజయ్యపేట వద్ద ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ భారీ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు భూమిపూజ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, ఈ ప్రాజెక్టును సాధించడం వెనుక ఉన్న సుదీర్ఘ ప్రయాణాన్ని, పట్టుదలను వివరిస్తూ భావోద్వేగ ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రులు హెచ్.డి.



- తరువాయి 2లో..

## అమరావతి కేవలం భ్రమ అని మాట్లాడుతున్న వారికి
# త్వరలోనే వాస్తవాలు కనిపిస్తాయి
**మంత్రి నారాయణ**



**అమరావతి, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** రాజధాని అమరావతి నిర్మాణంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి నిర్మాణం కేవలం భ్రమ అని మాట్లాడుతున్న వారికి

- తరువాయి 2లో..

## పుదుచ్చేరి ఎన్నికల్లో
# 'టీవీకే' సంచలనం..


- 30 సీట్లలో ఒంటరి పోరు!



**తమిళనాడు :** తమిళ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో జరగనున్న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. కేంద్ర పాలిత ప్రాంతంలోని మొత్తం 30

- తరువాయి 2లో..

## హైదరాబాద్‌ను మూడు ప్రత్యేక జోన్లుగా
# విభజిస్తున్నాం: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీకి అనుగుణంగా హైదరాబాద్ నగరాన్ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శాసనమండలిలో అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, భవిష్యత్ అవసరాల దృష్ట్యా నగరాన్ని

- తరువాయి 2లో..

# విజయమ్మ లేఖ నిజం..

- దమ్ముంటే జగనే సమాధానం చెప్పాలి: వైఎస్ షర్మిల




**అమరావతి, మార్చి 23(తెలుగురాష్ట్రం ప్రతినిధి)** తమ కుటుంబ ఆస్తుల వివాదంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో స్పందించారు. తన సోదరుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై సంచలన ఆరోపణలు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసును పక్కదారి పట్టించేందుకే వైసీపీ నేతలు ఆస్తుల వివాదాన్ని తెరపైకి తెస్తున్నారని ఆమె మండిపడ్డారు. తన తల్లి వైఎస్ విజయమ్మ విడుదల చేసిన లేఖలోని ప్రతి అక్షరం నిజమని,

- తరువాయి 2లో..

## పోలీసుల తీరుపై
# అంబటి ధ్వజం..

- అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళతానని హెచ్చరిక



**అమరావతి, మార్చి 23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)** తన నివాసం, కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. జనవరి 31న సుమారు 7 గంటల పాటు తన ఆస్తులపై విధ్వంసం సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు యంత్రాంగంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన ఇంటిపై దాడి చేసిన వారికి

- తరువాయి 2లో..

# పశ్చిమాసియా సంక్షోభంతో భారత్‌కు ఊహించని సవాళ్లు..

కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇప్పటికే సభకు వివరించారని గుర్తుచేశారు. ఈ సంక్షోభానికి త్వరగా పరిష్కారం కనుగొనాలని ప్రపంచ దేశాలన్నీ కోరుకుంటున్నాయని తెలిపారు.

**ఇంధన సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు**

భారత్‌కు అవసరమైన ముడిచమురు, గ్యాస్, ఎరువులు వంటివి పెద్ద మొత్తంలో హర్మూజ్ జలసంధి నుంచే వస్తాయని ప్రధాని మోదీ గుర్తుచేశారు. యుద్ధం కారణంగా ఈ మార్గంలో నౌకల రాకపోకలు సవాలుగా మారాయని అన్నారు. "అయినప్పటికీ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడకుండా మా ప్రభుత్వం ప్రయత్నాలు చేసింది" అని ఆయన వివరించారు. దేశం తన ఎల్పీజీ అవసరాల్లో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున, సరఫరాలో అనిశ్చితిని దృష్టిలో ఉంచుకుని దేశీయ వినియోగదారులకే తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అదే సమయంలో దేశీయంగా ఎల్పీజీ ఉత్పత్తిని కూడా పెంచుతున్నట్లు చెప్పారు.

**వ్యూహాత్మక చర్యలతో పెరిగిన ఇంధన భద్రత**

గత 11 ఏళ్లలో ఇంధన భద్రత కోసం తమ ప్రభుత్వం తీసుకున్న వ్యూహాత్మక చర్యలను ప్రధాని మోదీ వివరించారు. గతంలో కేవలం 27 దేశాల నుంచి ముడి చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్పీజీ వంటివి దిగుమతి చేసుకోగా, నేడు 41 దేశాల నుంచి దిగుమతి చేసుకునే స్థాయికి చేరామని తెలిపారు. సంక్షోభ సమయాల కోసం ముడి చమురు నిల్వలకు ప్రాధాన్యత ఇచ్చామని, ప్రస్తుతం దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని 64 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా పెంచేందుకు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఇవి కాకుండా ఆయిల్ కంపెనీల వద్ద ఉండే నిల్వలు అదనమని అన్నారు. చమురు, గ్యాస్ సరఫరాలు నిరంతరాయంగా కొనసాగేలా వివిధ దేశాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, గల్ఫ్, ఇతర సముద్ర మార్గాలను నిశితంగా గమనిస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

**పరిస్థితులు ఆందోళనకంగా ఉన్నాయి**

పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఈ సంక్షోభం భారత్‌కు ఆర్థిక, జాతీయ భద్రత, మానవతా పరమైన సవాళ్లను సృష్టిస్తోందని వివరించారు. "యుద్ధంలో చిక్కుకున్న దేశాలతో, దాని ప్రభావానికి గురైన దేశాలతో భారత్‌కు విస్తృతమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. మనకు అవసరమైన ముడి చమురు, గ్యాస్‌లో సింహభాగం ఈ ప్రాంతం నుంచే దిగుమతి అవుతోంది. ఇతర దేశాలతో మన వాణిజ్యానికి ఈ ప్రాంతం ఒక ముఖ్యమైన మార్గం కూడా. అందువల్ల, ఈ యుద్ధం మనపై తీవ్ర ప్రభావం చూపుతోంది" అని మోదీ పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు నివసిస్తూ, పనిచేస్తున్నారని, అలాగే వాణిజ్య నౌకల్లో పనిచేసే భారత సిబ్బంది సంఖ్య కూడా చాలా ఎక్కువని, ఈ కారణాల వల్ల భారత్ ఆందోళన సహజంగానే ఎక్కువగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

**ప్రవాస భారతీయుల భద్రతే మా ప్రథమ ప్రాధాన్యం**

సంక్షోభ ప్రాంతాల్లోని భారతీయుల భద్రత, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. "యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ప్రభావిత దేశాల్లోని ప్రతి భారతీయుడికి అవసరమైన సహాయాన్ని అందిస్తున్నాం. నేను స్వయంగా రెండు దఫాలుగా చాలా పశ్చిమాసియా దేశాల అధినేతలతో ఫోన్‌లో మాట్లాడాను. భారతీయులకు పూర్తి భద్రత కల్పిస్తామని వారంతా హామీ ఇచ్చారు" అని తెలిపారు. దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు గాయపడ్డారని చెబుతూ, వారి కుటుంబాలకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందేలా చూస్తున్నామని వివరించారు. ఇప్పటికే 3,75,000 మందికి పైగా భారతీయులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వచ్చారని, ఒక్క ఇరాన్ నుంచే 700 మంది మెడికల్ విద్యార్థులతో సహా వెయ్యి మంది వచ్చారని తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయ పాఠశాలల్లో 10, 12వ తరగతి పరీక్షలను సీబీఎస్ఈ రద్దు చేసిందని, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

**రైతులపై ప్రభావం పడకుండా చర్యలు**

పశ్చిమాసియా సంక్షోభం రైతులపై ప్రభావం చూపకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని ప్రధాని మోదీ భరోసా ఇచ్చారు. "రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలు దేశంలో పుష్కలంగా ఉన్నాయి. ఖరీఫ్ సీజన్‌లో విత్తనాలు వేయడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తాం. గత కొన్నేళ్లుగా మేం తీసుకున్న చర్యల వల్ల వివిధ మార్గాల్లో ఎరువుల దిగుమతి సాధ్యమైంది. రైతులకు 'మేక్ ఇన్ ఇండియా' ఎరువుల ప్రత్యామ్నాయాన్ని కూడా ఇచ్చాం" అని ఆయన వివరించారు. డీజిల్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు రైతులకు 22 లక్షలకు పైగా సోలార్ పంపులను అందజేసినట్లు గుర్తుచేశారు.

# నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు..

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి వారి నాయకత్వం అద్వితీయంగా రాణిస్తోంది. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేశ్ కూడా నిరూపించుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించారు" అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం అనకాపల్లిని ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు.

**విశాఖ ఉక్కుపై స్పష్టమైన హామీ**

ఇదే వేదికపై నుంచి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (=×చీూ) పునరుద్ధరణపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పష్టమైన హామీ ఇచ్చారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను స్థిరీకరించి, గాడిలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.11,440 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయడానికి, ఉక్కు రంగంలో దాని పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కేంద్రం కట్టుబడి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో ఆ సంస్థను తిరిగి వృద్ధి పథంలో నిలుపుతాం" అని ఆయన స్పష్టం చేశారు.

**లక్ష మందికి ఉపాధి.. ప్రాంతీయ అభివృద్ధి**

ఈ ప్రాజెక్టును 5,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 17.8 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో పనిచేస్తుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా రూ.11,000 కోట్లకు పైగా పెట్టుబడితో 50 మిలియన్ టన్నుల సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనున్నారు. ఇది మరో 6,000 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ ప్లాంట్ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని కుమారస్వామి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి ఉత్పాదన ప్రారంభించాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# నక్కపల్లి స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్ర అభివృద్ధికి నూతన దిశ...

రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు పెట్టడానికి ఈ స్టీల్ ప్లాంట్ ఉపకరిస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. చంద్రబాబు నాయుడు అనే నేను చెబుతున్నా... పరిశ్రమలకు ఏపీనే బెస్ట్ ప్లేస్ అంటూ సీఎం ప్రకటించారు. సోమవారం అనకాపల్లి జిల్లా పాయకరావుపేట నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు శంకుస్థాపన ఘనంగా జరిగింది. కేంద్రమంత్రి హెచ్‌డి కుమార స్వామి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్ సంస్థకు చెందిన ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."20 నెలల్లోనే స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏర్పాటును శంకుస్థాపన చేసుకున్నాం. ఈ భారీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షమంది యువతకు ఉద్యోగాలు వస్తాయి. ఈ ప్రాజెక్టు రావడానికి కృషి చేసిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను అభినందిస్తున్నా. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం భూమిని ఇచ్చిన రైతులందరికీ ధన్యవాదాలు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుంది. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు జాతీయ స్థాయిలోనే కాదు... ప్రపంచ వ్యాప్తంగా చాలా మంచి పేరుంది. ఇలాంటి సంస్థ ఏపీకి రావడం చాలా మంచి పరిణామం. అందుకే చెబుతున్నాను... ఇవాళ జరిగిన శంకుస్థాపన స్టీల్ ప్లాంట్ కోసం మాత్రమే కాదు... స్టీల్ సిటీకి జరిగిన శంకుస్థాపన. ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మాణం జరుగుతుంది. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు. 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్టర్ ఫర్నేస్, డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారు. అలాగే జాతీయ రహదారిని అనుసంధానిస్తూ 4 లేన్ల రహదారి కూడా పూర్తి అవుతుంది. పరిశ్రమకు ముడి ఇనుము సరఫరా కోసం పైప్ లైన్ కూడా వేయబోతున్నారు. ఈ ప్లాంట్ కోసం పైప్ లైన్ వేయాలని ప్రధానిని కోరితే వెంటనే అంగీకరించారు. ఉక్కు ఉత్పత్తి ఒక్కటే కాదు ఆర్థిక లావాదేవీలతో విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపు రేఖలు మారతాయి" అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**అనుమతులు వేగంగా ఇస్తాం... అదే వేగంతో అభివృద్ధి చేయండి**

"ఈ పరిశ్రమకు ఇంత వేగంగా భూసేకరణ, అనుమతులను ఒక్క ఏపీలోనే ఇచ్చాం. చంద్రబాబు అను నేను చెబుతున్నాను... దేశంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన ప్రాంతం ఆంధ్రప్రదేశ్. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం, రాష్ట్రం ఉంది. నిపుణులు, మానవ వనరులు ఏపీకి మాత్రమే సొంతం. టూరిజం నుంచి డేటా సెంటర్ వరకూ, ఫుడ్ ప్రాసెసింగ్ నుంచి తయారీ రంగం వరకూ అన్నింటికీ ఏపీలో మెండైన అవకాశాలు ఉన్నాయి. కొత్త ఆలోచనలతో వచ్చి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే నినాదాన్ని విజయవంతం చేస్తాం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు కాబోతోంది. 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావటం దేశంలో ఇదే తొలిసారి. బీపీసీఎల్ సహా పెద్ద పెద్ద పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయి. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలల్లోనే రాష్ట్రానికి 20.35 లక్షల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. విశాఖ ఎకనామిక్ రీజియన్ నాలెడ్జి ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీ సెంటర్లు ఇలా కీలకమైన కేంద్రంగా విశాఖ మారుతోంది. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు పెట్టుబడి పెడుతున్నాయి. రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా ఉత్తరాంధ్ర మారుతుంది. పరిశ్రమలకు అవసరమైన నీటిని పోలవరం ద్వారా అందిస్తాం. కొత్తగా పోర్టులు, ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. ఉత్తరాంధ్రలో మూలపేట పోర్టు, జూలైలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభిస్తాం. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకునేందుకు సహకారం ఇస్తాం. ఈ పరిశ్రమ నిర్మాణంలో రైతులు తమ భూములను త్యాగం చేశారు. వారికి సహకారం అందించాలి. ఉక్కు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్‌ను ఏర్పాటు చేస్తున్నందుకు ధన్యవాదాలు. మొదటిగా అనకాపల్లి జిల్లా యువతకు ఈ పరిశ్రమలో ఉద్యోగాలు కల్పించాలి. ఆవిష్కరణల కోసం మెటలర్జీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు అభినందనలు" అని ముఖ్యమంత్రి అన్నారు.

**అభివృద్ధి చేస్తామని చెప్పాం... చేసి చూపిస్తున్నాం**

"ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లే ఈ ప్రాజెక్టు సాకారమైంది. రాష్ట్రంపై ప్రధాని చూపిస్తున్న అభిమానానికి ఈ వేదిక పైనుంచి మరోసారి కృతజ్ఞతలు చెబుతున్నా. ప్రధాని మోదీ చెప్పిన జష్ట్రఅజుశ్రీ రాష్ట్రఅజూ తయారీ విధానానికి ఏపీ తిరుగులేని వేదిక. ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో నేడు ఈ పరిశ్రమ రాష్ట్రానికి వచ్చింది. డబుల్ ఇంజన్ సర్కార్ విజయం ఇది. రాష్ట్రాన్ని పునర్ నిర్మాణం చేస్తామని... నేను, పవన్ కళ్యాణ్ చెప్పాం. అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలన చేసి చూపిస్తున్నాం. ఏ పని తలపెట్టినా సంపూర్ణ మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నా. మంత్రి లోకేష్ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు."అని సీఎం చెప్పారు.

**నైపుణ్యాభివృద్ధి, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ఒప్పందం**

యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన, సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో రెండు వేర్వేరు ఒప్పందాలను ఆర్సెలార్ మిట్టల్- నిప్పన్ స్టీల్ సంస్థ చేసుకున్నాయి. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా స్థానిక యువతకు నైపుణ్యాలు కల్పించేలా ఒక ఒప్పందం, ఆధునిక ఉత్పత్తి సామర్థ్యాలపై సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు మరో ఒప్పందం కుదుర్చుకున్నాయి. అత్యాధునిక మెటలర్జికల్ ఇనిస్టిట్యూట్ ద్వారా యువతకు మెరుగైన నైపుణ్యం, తయారీ సామర్థ్యాలను కల్పిస్తామని ఆర్సెలార్ మిట్టల్ -నిప్పన్ స్టీల్ ఇండియా చైర్మన్ ఆదిత్య మిట్టల్ ప్రకటించారు.

**ఎక్స్ పీరియన్స్ జోన్ సందర్శన**

శంకుస్థాపన కార్యక్రమానికి ముందు అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎక్స్ పీరియన్స్ జోన్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. సీఎంతోపాటు కేంద్ర మంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎక్స్ పీరియన్స్ జోన్ ను సందర్శించారు. ూవీ-చీూ ఇండియా ప్లాంట్ కు సంబంధించిన వివరాలు, ఉక్కు రంగంలో ూవీ-చీూ ఇండియా సంస్థ ప్రగతి వంటి అంశాలపై ప్రదర్శించిన వీడియోలను తిలకించారు. దశల వారీగా ఏర్పాటు చేయబోయే స్టీల్ ప్లాంట్ మినియేచర్ ను సీఎం, కేంద్ర మంత్రులు, డిప్యూటీ సీఎం, మంత్రులు తిలకించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, టీజీ భరత్, అచ్చెన్నాయుడు, గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ఆర్సెలార్ మిట్టర్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఆర్సెలార్ మిట్టల్ సీఈఓ ఆదిత్య మిట్టల్, నిప్పన్ స్టీల్ ప్రతినిధులు, బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

# ట్రంప్‌తో మేం చర్చలు జరపలేదు..

యుద్ధ విరమణ ప్రతిపాదన చేయాల్సింది యుద్ధం ప్రారంభించిన దేశం (ఇజ్రాయెల్) అని ఇరాన్ ఉద్ఘాటించింది. ఇవాళ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. "గత రెండు రోజులుగా ఇరాన్‌తో జరిపిన చర్చలు ఫలప్రదంగా సాగాయి. అందుకే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలు, ఇతర మౌలిక సదుపాయాలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని రక్షణ శాఖను ఆదేశించాను. ఈ చర్చల ఫలితాన్ని బట్టి తదుపరి చర్యలు ఉంటాయి" అని ఆయన పేర్కొన్నారు. అయితే, ట్రంప్ ప్రకటన వెలువడిన కొద్దిసేపటికే ఇరాన్ దీనిపై ఘాటుగా స్పందించింది. అమెరికాతో ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఎలాంటి సంప్రదింపులు జరగలేదని ఇరాన్ అధికారిక మీడియా వర్గాలు తేల్చిచెప్పాయి. ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం.. తమ హెచ్చరికల కారణంగానే ట్రంప్ వెనక్కి తగ్గారని, తన ఓటమిని కప్పిపుచ్చుకోవడానికే చర్చల నాటకం ఆడుతున్నారని ఇరాన్ వర్గాలు ఆరోపించాయి. గతంలో విధించిన 48 గంటల గడువు ముగుస్తుండటంతో ట్రంప్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఒకవైపు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ చెబుతుండగా, మరోవైపు ఇరాన్ ఖండిస్తుండటంతో గందరగోళం నెలకొంది. మరోవైపు, ట్రంప్ ప్రకటన ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పడిపోయాయి.

# గ్యాస్ సంక్షోభానికి చెక్... ఎల్పీజీకి బదులు పీఎన్జీ!..

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. దీనికి పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ), విద్యుత్ పరికరాల వినియోగం పెరిగేలా చూడాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ పీఎన్జీ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. ఎల్పీజీ సరఫరా, అకాల వర్షాలతో తలెత్తిన పంట నష్టంపై సోమవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పీఎన్జీ విస్తరణ కోసం 2.34 లక్షల కనెక్షన్లు అందుబాటులో ఉన్నప్పటికీ 60 వేల మంది వినియోగదారులు మాత్రమే కనెక్షన్లు పొందారని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే దీనిని 100 శాతం వినియోగించుకునేలా చూడటంతో పాటు, జిల్లాకు కనీసం 10 వేలకు తగ్గకుండా నూతన కనెక్షన్లు ఇవ్వాలంటూ సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. శ్రీకాకుళం – కాకినాడ పైప్ లైన్ పునరుద్ధరణపై కేంద్ర మంత్రికి లేఖ రాయాలని చెప్పారు. ఏపీ సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌కు వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వచ్చే కేబినెట్ సమావేశానికి 'నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్' విధానాన్ని తీసుకురావాలని చెప్పారు. గ్యాస్ సంక్షోభం విద్యుత్ రంగానికి ఒక అవకాశమని, ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ కుక్కర్లు వంటివి ప్రత్యామ్నాయ వనరుగా వినియోగించేలా చూడాలన్నారు. విద్యా సంస్థలకు, ఆస్పత్రులు, అంగన్వాడీలు, అన్న క్యాంటీన్లు, హోటళ్లకు ప్రాధాన్యతా క్రమంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. మరోవైపు గత ఐదు రోజులుగా గృహావసరాల కోసం రోజుకు సగటున 1.80 లక్షల సిలిండర్లు పంపిణీ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మరో 14,444 మెట్రిక్ టన్నుల గ్యాస్ నిల్వలు ఉన్నాయని చెప్పారు. అటు అకాల వర్షాల కారణంగా రాష్ట్రంలో సంభవించిన పంట నష్టం ప్రాథమిక వివరాలపైనా ముఖ్యమంత్రి అధికారులతో చర్చించారు. ఈ నెల 26వ తేదీ కల్లా పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయంలో జీఎస్డీపీ 40 శాతం, ఉత్పాదన 71 శాతం పెరగడంతో పంటల నిర్వహణ, పంటల మార్పిడిపై దృష్టి పెట్టాలన్నారు.

**ఏఐ సాయంతో తిరుమలలో పెరిగిన దర్శనాలు**

టెక్నాలజీ వినియోగించడంతో అన్నింటా మంచి ఫలితాలు వస్తున్నాయని... దీనికి తిరుమలలో పెరిగిన దర్శనాల సంఖ్యనే నిదర్శనమని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. ఏఐ సాయంతో తిరుమలలో క్యూలైన్లు, భక్తుల రద్దీ... నిర్వహణ వల్ల నిరీక్షణ సమయం తగ్గిందని, దీంతో 20 శాతం వరకు భక్తులు అదనంగా దర్శనాలు చేసుకునే అవకాశం లభించిందన్నారు. ఇప్పుడు కొండపై ప్రసాదం బావుంది, దర్శనం బావుంది, శ్రీవారి సేవకులు, భక్తుల్లో సంతృప్తి పెరిగిందని అన్నారు. అత్యాధునిక ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా తిరుమల ప్రసాదాల్లో న్యూట్రిషనల్ విలువలు, పదార్థాల క్వాలిటీ చెక్ చేస్తున్నామని, దీంతో భవిష్యత్‌లో కల్తీకి ఆస్కారం ఉండదని సీఎం అన్నారు. ఇదే తరహాలో మిగిలిన శాఖలు మెరుగైన ప్రజా సేవలకు ఏఐ ఇంటిగ్రేషన్‌పై దృష్టి పెట్టాలన్నారు. ఐఓటీ పరికరాలు, సెన్సార్లు, సీసీ టీవీ లాంటి వివరాలతో త్వరితగతిన నిర్ణయాలు తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా సాగు వ్యయం తగ్గించి, ఉత్పత్తి పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో డ్రోన్ల వినియోగంపైనా అధ్యయనం జరపాలన్నారు. రాష్ట్రంలో బ్యాండ్ విడ్త్ పెంచేలా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ శాఖలు అవేర్, డేటా వినియోగం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించేలా చూడటం కీలకమన్నారు. ఈ సమావేశానికి మంత్రులు కొలుసు పార్థ సారధి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

# పాలన బలంగా ఉంటేనే... పెట్టుబడులు బలంగా వస్తాయి

'2024లో రాష్ట్ర ప్రజలకు చెప్పిన మాట ఇదే.. రాష్ట్రం బలంగా ఉండాలి.. రాష్ట్రంలోకి పెట్టుబడులు రావాలి.. అలా జరగాలి అంటే రాష్ట్రంలో దార్శనికత ఉన్న పటిష్టమైన నాయకత్వం ఉండాలని చెప్పాను. ఇప్పుడు పెట్టుబడులు వస్తున్నాయి' అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి రూపంలో అలాంటి నాయకత్వం రాష్ట్రంలో ఉండబట్టే దేశంలో 25 శాతం పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కి వస్తున్నాయన్నారు. సోమవారం అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండల పరిధిలో ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో స్థాపించనున్న గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి శ్రీ హెచ్.డి.కుమారస్వామి గారు, రాష్ట్ర ఐటి, విద్యా శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారు, రాష్ట్ర, కేంద్ర మంత్రులతో కలసి పాల్గొన్నారు. ఉక్కు కర్మాగారం భూమి పూజ అనంతరం శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండల పరిధిలో నిర్మిస్తున్న ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఇండియా ఆధ్వర్యంలో నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఇండియా రూ. 1.35 లక్షల కోట్లతో 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ భారీ కర్మాగారం ఉత్తరాంధ్ర ప్రాంత దశ దిశ మారిపోనున్నాయి. లక్ష మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనుంది. దేశంలోనే అత్యాధునిక సాంకేతికతతో ఏర్పాటు కానున్న ఈ గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పరిమిత స్థాయి కర్బన ఉద్గారాలను విడుదల చేస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి పరిశ్రమలు రావాలి. వచ్చే పరిశ్రమలు తక్కువ మోతాదులో కాలుష్యం వెదజల్లేవిగా ఉండాలన్నది నా ఆకాంక్ష. దాన్ని ఆచరణలో పెడుతున్న ఆర్సెలర్ మిత్తల్, నిప్పన్ స్టీల్ ఇండియా సంస్థకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఎన్డీఏ కూటమి తరఫున ఈ సంస్థను రాష్ట్రంలోకి మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నాను.

ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీ భూపతిరాజు శ్రీనివాస వర్మ గారు, రాష్ట్ర శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు, హోంశాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత గారు, మంత్రులు శ్రీ కొల్లు రవీంద్ర గారు, శ్రీ అచ్చెన్నాయుడు గారు, శ్రీ టి.జి. భరత్ గారు, శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి గారు, అనకాపల్లి పార్లమెంటు సభ్యులు శ్రీ సి.ఎం. రమేష్ గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారు, వివిధ నియోజకవర్గాల శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# ఆ 30 నిమిషాల జూమ్ కాల్.. ఏపీ తలరాతనే మార్చేసింది

కుమారస్వామి, శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఛైర్మన్ లక్ష్మీ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, ఈ భూమిపూజ కేవలం ఒక పరిశ్రమకు శంకుస్థాపన కాదని, ఇది ఆంధ్రప్రదేశ్ పై, భారతదేశంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని అన్నారు. ఈ ప్రాజెక్టు వెనుక ఉన్న తన ప్రయత్నాలను లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "2019 జనవరిలో దావోస్‌లో ఆదిత్య మిట్టల్‌ను కలవడానికి ప్రయత్నించాను. కానీ ఆయన నాకు సమయం ఇవ్వలేదు. అయినా పట్టువదలలేదు. టాటా గ్రూప్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన్ను కలిసి, ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు పెట్టుబడి పెట్టకూడదని అడిగాను. అప్పటికే తాము ఇతర రాష్ట్రాలను పరిశీలిస్తున్నామని ఆయన వినయంగానే అయినా నిక్కచ్చిగా చెప్పారు. అయినా నేను పట్టుదలతో, ఒకవేళ మీ ప్రాజెక్టు అక్కడ కార్యరూపం దాల్చకపోతే, ఆంధ్రప్రదేశ్ మీకోసం సిద్ధంగా ఉంటుందని చెప్పాను. అది కేవలం ఆత్మవిశ్వాసం కాదు, మాకున్న దృఢ సంకల్పం" అని లోకేశ్ వివరించారు. సంవత్సరాలు గడిచాయని, 2024 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో అద్భుత విజయాన్ని అందించి, మరోసారి సేవ చేసే అవకాశం కల్పించారని లోకేశ్ తెలిపారు. "తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క రోజు కూడా వృథా చేయకుండా వేగంగా పనులు ప్రారంభించాం. 2024 సెప్టెంబర్ 22, ఆదివారం రాత్రి 8:30 గంటలకు ఆదిత్య మిట్టల్‌తో నేను చేసిన 30 నిమిషాల జూమ్ కాల్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును శాశ్వతంగా మార్చివేసిందని నేను నమ్ముతున్నాను. ఆ కాల్ ఫలితంగానే, భారత దేశ చరిత్రలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ పెట్టుబడులలో ఒకదాన్ని మనం సాధించగలిగాం. ఇదే వ్యాపార సౌలభ్యం అంటే.. ఇదే నూతన ఆంధ్రప్రదేశ్" అని లోకేశ్ గర్వంగా ప్రకటించారు. తన పాదయాత్ర అనుభవాన్ని పంచుకుంటూ, "2023లో రాష్ట్రవ్యాప్తంగా 3,132 కిలోమీటర్ల పాదయాత్ర చేశాను. గంగాధర నెల్లూరులో మోహన అనే రోడ్డు పక్కన బజ్జీలు అమ్ముకునే మహిళను కలిశాను. ఆమె గత 30 ఏళ్లుగా అక్కడే బజ్జీలు అమ్ముతూ, భర్తను మద్యానికి కోల్పోయినా, సంపాదించిన ప్రతి రూపాయిని కూడబెట్టి ఇద్దరు పిల్లలను చదివించింది. 'మీకు నేనేం చేయాలి?' అని అడిగితే, 'నాకు సంక్షేమ పథకాలు వద్దు, నా పిల్లలకు ఉద్యోగాలు కల్పించండి, చాలు' అని ఆమె చెప్పిన మాట నా ప్రయాణమంతా నన్ను వెంటాడింది. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని మేం ఇచ్చిన హామీకి ఆ తల్లే స్ఫూర్తి" అని లోకేశ్ భావోద్వేగంగా చెప్పారు. ఈరోజు ఈ భూమిపూజ కార్యక్రమం తనకు చాలా ప్రత్యేకమని, ఆంధ్రప్రదేశ్ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోగలుగుతున్నందుకు గర్వంగా ఉందని అన్నారు. "కఠోర శ్రమ, పట్టుదల, నమ్మకం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పుడు మనం ఇప్పటికే స్థిరపడిన రాష్ట్రాలతో పోటీ పడుతూ, దేశంలోనే నంబర్ వన్ పెట్టుబడుల గమ్యస్థానంగా మారాం. ప్రపంచ స్థాయి కార్పొరేట్లను ఆకర్షించి, రికార్డు సమయంలో భూములు అప్పగించి, ప్రాజెక్టులు ప్రారంభించే మా సామర్థ్యానికి ఈ భూమిపూజే నిదర్శనం. అత్యాధునిక టెక్నాలజీ, హై-గ్రేడ్ స్టీల్ ఉత్పత్తిలో ప్రత్యేకత కలిగిన ఈ స్టీల్ ప్లాంట్ రాష్ట్రానికి వస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఒకటి" అని లోకేశ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# అమరావతి కేవలం భ్రమ అని మాట్లాడుతున్న వారికి త్వరలోనే వాస్తవాలు కనిపిస్తాయి

త్వరలోనే వాస్తవాలు కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయని హెచ్చరించారు. అమరావతిలో నిర్మించబోయే ప్రతి కట్టడం 'ఐకానిక్'గా ఉంటుందని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనం ప్రపంచంలోనే అత్యుత్తమ శాసనసభ కేంద్రంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణం కోసం చేస్తున్న అప్పుల గురించి వస్తున్న ఆరోపణలపై మంత్రి నారాయణ స్పష్టమైన వివరణ ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వానికి ఎటువంటి ఆర్థిక క్రమశిక్షణ లేదని విమర్శించిన ఆయన, కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు వెళుతోందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి చేసిన భూముల విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంతోనే పెండింగ్‌లో ఉన్న అప్పులను తీరుస్తామని వెల్లడించారు. భూముల విలువ పెరిగేలా మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం అమరావతిలో పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల కోసం నిర్మిస్తున్న సుమారు 3,500 ఫ్లాట్లు ఈ మార్చి నెలాఖరు కల్లా పూర్తి కానున్నాయని చెప్పారు. సెక్రటేరియట్, హైకోర్టు వంటి ఐకానిక్ భవనాలను 2028 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని వెల్లడించారు. రైల్వే స్టేషన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, స్పోర్ట్స్ సిటీ కోసం ఇప్పటికే రెండో విడత ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని తెలిపారు.

**హైదరాబాద్‌ను మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నాం: రేవంత్ రెడ్డి**

మూడు ప్రత్యేక జోన్లుగా విభజిస్తున్నట్లు వెల్లడించారు. క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా ఈ ప్రణాళిక సాగనుంది. నగరంలోని కాలుష్యాన్ని తగ్గించేందుకు ఓఆర్ఆర్ లోపల ఉన్న పరిశ్రమలన్నింటినీ వెలుపలికి తరలిస్తామని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించడమే లక్ష్యంగా అండర్‌పాస్‌లు, సర్ఫేస్ రోడ్లు మరియు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు సీఎం తెలిపారు. ముఖ్యంగా శామీర్‌పేట, మేడ్చల్ వైపు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రత్యేక కారిడార్లు నిర్మిస్తామని, దీని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థలతో మాట్లాడి భూసేకరణ చేస్తున్నామని పేర్కొన్నారు. మెట్రో రైలు విస్తరణకు ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వమే రూ.15 వేల కోట్లు కేటాయించి మెట్రోను స్వాధీనం చేసుకుందని, త్వరలోనే మరో 76 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తామని భరోసా ఇచ్చారు. నగర సుందరీకరణలో భాగంగా మూసీ నది పునరుజ్జీవనంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, డ్రైనేజీ వ్యవస్థను ఆధునికీకరిస్తే మూసీ సుందరీకరణ వేగంగా పూర్తవుతుందని రేవంత్ రెడ్డి వివరించారు. అలాగే 30 వేల ఎకరాల్లో అత్యాధునిక 'ఫ్యూచర్ సిటీ'ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని, గతంలో గుజరాత్ అభివృద్ధి కోసం అన్ని పార్టీలు ఎలాగైతే కలిశాయో, హైదరాబాద్ అభివృద్ధి కోసం కూడా ప్రతిపక్షాలు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పుదుచ్చేరి ఎన్నికల్లో 'టీవీకే' సంచలనం..

అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ తమ అభ్యర్థులను నిలబెడుతున్నట్లు విజయ్ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో ఇతర పార్టీల నుంచి వచ్చిన పలువురు సీనియర్ నాయకులకు చోటు కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది. పుదుచ్చేరి బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వి.స్వామినాథన్‌కు లాస్‌పేట స్థానం, ఇటీవల బీజేపీ నుంచి టీవీకేలో చేరిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఏ.కె.సాయి జె. శరవణ కుమార్‌కు తిరుభువనై నియోజకవర్గం టికెట్ కేటాయించారు. వీరితో పాటు అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే కె.ఏ.యు.అసనా, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఎన్.ధనవేలు, పుదుచ్చేరి మాజీ డీజీపీ వి.జె.చంద్రన్ వంటి ప్రముఖులు కూడా టీవీకే తరపున బరిలో నిలిచారు. ఈ జాబితాలో ఇద్దరు మహిళలకు కూడా విజయ్ ప్రాతినిధ్యం కల్పించారు. ఏప్రిల్ 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, పుదుచ్చేరి ఎన్నికలను విజయ్ ఒక 'టెస్ట్ గ్రౌండ్'గా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకుండా ఒంటరిగా పోటీ చేయడం ద్వారా క్షేత్రస్థాయిలో తన పార్టీ బలాన్ని అంచనా వేసుకోవాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. పుదుచ్చేరి అసెంబ్లీకి ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# విజయమ్మ లేఖ నిజం..

దమ్ముంటే ఆ లేఖపై జగనే నేరుగా మాట్లాడాలని సవాల్ విసిరారు. సోమవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, వైసీపీ నేతలపై అత్యంత ఘాటు వ్యాఖ్యలు చేశారు.

**ఆస్తుల కోసం కాదు.. న్యాయం కోసమే పోరాటం**

వివేకానంద రెడ్డిది హత్య అని తాను నిజం మాట్లాడటమే నేరమైందని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. "నిజం చెప్పినందుకే నాపై ఇంతగా విరుచుకుపడుతున్నారు. వివేకా హత్య కేసులో సాక్షి మీడియా ఏడు గంటల పాటు గుండెపోటు అని ఎందుకు ప్రచారం చేసిందో చెప్పే ధైర్యం వైసీపీ నేతలకు లేదు. దానికి సమాధానం చెప్పాల్సింది అవినాష్ రెడ్డి, సాక్షిని నడుపుతున్న భారతీ రెడ్డి. ఆ విషయంపై మాట్లాడలేక, ఆస్తులంటూ కొత్త వివాదాన్ని సృష్టిస్తున్నారు," అని షర్మిల విమర్శించారు. తాను ఆస్తుల కోసం పాకులాడుతున్నట్టు, చంద్రబాబు చేతిలో కీలుబొమ్మగా మారినట్టు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని అన్నారు. తన పోరాటం ఆస్తుల కోసం కాదని, ఒకవేళ అదే తన అజెండా అయితే తెలంగాణలో కాకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే పార్టీ పెట్టేదాన్నని స్పష్టం చేశారు. జగన్‌తో తాను సంతకం చేసిన ఎంఓయూ పత్రాలను ఇన్నాళ్లూ కోర్టుకు సమర్పించలేదని, కేవలం జగన్ తన తల్లిపై కేసు వేయడం వల్లే ఆ పత్రాలు బయటకు వచ్చాయని వివరించారు.

**విజయమ్మ లేఖ వాస్తవం.. దమ్ముంటే కాదనమనండి**

తన తల్లి విజయమ్మ విడుదల చేసిన లేఖపై వైసీపీ సైతాన్ సైన్యం చేస్తున్న దుష్ప్రచారాన్ని షర్మిల తిప్పికొట్టారు. "విజయమ్మ అంటే రాజశేఖర్ రెడ్డి గారిలో సగం. ఆయన ఆశయాలకు సజీవ రూపం. అలాంటి వ్యక్తి, నలుగురు బిడ్డలకు ఆస్తి సమానంగా పంచాలన్నది రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశమని, జగన్ అన్యాయం చేస్తున్నాడని లేఖలో స్పష్టంగా రాశారు. ఈ గోబెల్స్ ప్రచారం ఆపాలని కూడా చెప్పారు. ఇకనైనా డీసెన్సీ ఉన్నవాళ్లు ఎవరూ ఈ విషయం మాట్లాడరు. ఇంకా మాట్లాడుతున్నారంటే, మొరగడం కుక్కల నైజం అనుకోవాలి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆ లేఖలోని సంతకం తన తల్లిది కాదని, ఒత్తిడితో పెట్టించానని వైసీపీ ప్రచారం చేస్తోందని, నిజంగానే ఆ సంతకం ఆమెది కాకపోతే విజయమ్మే స్వయంగా మీడియా ముందుకు వచ్చి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. జగన్ అయినా తన తల్లితో మాట్లాడించి నిజానిజాలు చెప్పించొచ్చు కదా అని నిలదీశారు.

**దమ్ముంటే జగనే మాట్లాడాలి**

ఈ ఆస్తుల వివాదం పూర్తిగా వ్యక్తిగతమైనదని, దీనిపై మాట్లాడాల్సింది జగన్మోహన్ రెడ్డి అని షర్మిల అన్నారు. "ఇది జగన్ వ్యక్తిగత, ఆస్తులకు సంబంధించిన విషయం. దీనిపై ఆయన పార్టీ నేతల చేత, సోషల్ మీడియా సైన్యం చేత ఎందుకు మాట్లాడిస్తున్నారు? రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశం, ఇద్దరం కలిసి సంతకాలు చేసిన ఎంఓయూ గురించి తెలిసిన జగన్ మాట్లాడాలి కదా? అంటే, ఆయనకు మాట్లాడే దమ్ము లేక ఇతరుల వెనుక దాక్కుంటున్నారని అనుకోవాలా?" అని షర్మిల ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ప్రత్యేక హోదాను, పోలవరాన్ని తాకట్టు పెట్టి మోదీకి దత్తపుత్రుడిగా మారింది జగనేనని, తాను కాదని ఆమె ఆరోపించారు.

**వైసీపీ నేతలపై తీవ్ర వ్యాఖ్యలు**

రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసమే తాను, తన తల్లి రాజకీయాల్లో ఉన్నామని, జగన్‌లా స్వార్థ రాజకీయాలు చేయడం లేదని షర్మిల అన్నారు. ఫ్రంట్ పేజీలో రాజశేఖర్ రెడ్డి గారి ఫోటో వేసుకుని సత్యమేవ జయతే అని చెప్పుకునే సాక్షి పత్రికకు నిజం పట్ల గౌరవం లేదని విమర్శించారు. జగన్‌కు నిజం వైపు నిలబడే ధైర్యం లేకపోవడం వల్లే తన పార్టీలోని నాయకులతో తనపై విమర్శలు చేయిస్తున్నారని షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాళ్లను నాయకులు అనాలో, కుక్కలు అనాలో మీరే అనుకోండి అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్నది జగనే అని, ఆయన దర్శకత్వంలోనే ఈ నాటకం నడుస్తోందని ఆమె ఆరోపించారు.

# పోలీసుల తీరుపై అంబటి ధ్వజం..

కేవలం ఏడేళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లతో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని, కానీ అదే సెక్షన్లతో తనను మాత్రం 18 రోజుల పాటు జైలుకు పంపడం అన్యాయమని అంబటి మండిపడ్డారు. నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ స్టేషన్ లోని సీసీటీవీ ఫుటేజీని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు. టీడీపీ నేతలు దాడి చేస్తున్నప్పుడు పోలీసులు వారికి పూర్తిగా సహకరించారని, తాను ఫిర్యాదు చేసే వరకు కనీసం సుమోటోగా కూడా కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు ఈ కేసులో దారుణంగా వ్యవహరించారని అన్నారు. ఈ దాడుల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ హస్తం ఉందని నేరుగా ఆరోపించారు. ఈ కేసులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అంబటి స్పష్టం చేశారు. ఈ ఘటనపై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని, హత్యాయత్నం, ఆస్తి నష్టం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని, అక్కడ న్యాయం జరగకపోతే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మెట్లు ఎక్కేందుకైనా సిద్ధమని హెచ్చరించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక




అల్లూరి, పోలవరం జోన్

https://epaper.teluguraastram.com

అమలాపురం మార్చి 24 మంగళవారం 2026




# మంచు ముసుగులో మృత్యు దూసుకొచ్చింది...జాతీయ రోడ్డుపై లారీ ఢీకొని రెండు పశువులు దుర్మరణం.

**- తెల్లవారుజామున పెంటపాడు వద్ద ఘోర ప్రమాదం.- దట్టమైన పొగమంచు--అతివేగం కలిసి ప్రాణహాని.- లారీతో సహా డ్రైవర్ పరారీ...పోలీసుల గాలింపు.పశువుల నిర్లక్ష్య సంచారంపై స్థానికుల ఆగ్రహం.**



**చింతపల్లి, మార్చి 23 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** పొగమంచు ముసుగులో మృత్యు విరుచుకుపడిన ఘటనలో రెండు మూగజీవాలు బలయ్యాయి. మండలంలోని పెంటపాడు గ్రామ పరిధిలోని బస్‌షెల్టర్ సమీపంలో 516(ఈ) జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదం స్థానికులను దిగ్భ్రాంతికి గురిచేసింది. పెంటపాడు గ్రామం రైతు కొర్ర లక్ష్మణ్‌కు చెందిన రెండు పశువులు రాత్రివేళ రహదారిపైనే నిద్రిస్తుండగా జీకే వీధి మండలం రింతాడ వైపు నుంచి అతివేగంగా దూసుకొచ్చిన భారత్ బెంజ్ లారీ అదుపుతప్పి వాటిపైకి ఎక్కింది. ఢీకొన్న తీవ్రతకు పశువులు అక్కడికక్కడే మృతి చెందగా, శరీర భాగాలు చెల్లాచెదురై రహదారిపై రక్తపు మడుగులు కనిపించి భయానక దృశ్యాన్ని తలపించాయి. ఘటన సమయంలో ప్రాంతమంతా దట్టమైన పొగమంచుతో కమ్ముకుపోవడం వల్ల వాహనదారులకు ముందున్న రోడ్డు కనిపించకపోవడం ప్రమాదానికి ప్రధాన కారణమై ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. అదేవిధంగా లారీ అధిక వేగంతో ప్రయాణించడం కూడా ప్రమాద తీవ్రతను పెంచిందని వారు చెబుతున్నారు. ప్రమాదం అనంతరం లారీ డ్రైవర్ వాహనంతో సహా అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సమీపంలోని సీసీ కెమెరా దృశ్యాలను సేకరించి పరారీలో ఉన్న డ్రైవర్‌ను గుర్తించే ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇదే జాతీయ రహదారిపై రాత్రివేళల్లో పశువులు సంచారం, రహదారిపైనే విశ్రాంతి తీసుకోవడం సాధారణమైపోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువుల యజమానుల నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనతో కొర్ర లక్ష్మణ్‌కు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లగా, కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. జాతీయ రహదారులపై రాత్రివేళల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేయాలని, వాహనాల వేగంపై నియంత్రణ విధించాలని, పశువుల సంచారం నియంత్రించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


# నీటి కష్టాలకు ముగింపు...పినపాడులో త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన.

**-జల జీవన్ మిషన్‌తో గ్రామానికి కొత్త ఊపు...20 వేల లీటర్ల సామర్థ్యంతో ట్యాంక్ నిర్మాణం ప్రారంభం.- ఏళ్ల నిర్లక్ష్యానికి ముగింపు...ఇంటింటికీ శుద్ధి చేసిన నీరు లక్ష్యంగా సర్పంచ్ సన్యాసమ్మ హామీ.- మహిళల నీటి కష్టాలకు చెక్...వేగవంతంగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు.-బెన్నవరం పంచాయతీ సర్పంచ్ సన్యాసమ్మ.**




**చింతపల్లి, మార్చి 23 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** త్రాగునీటి సమస్యతో ఏళ్ల తరబడి సతమతమవుతున్న పినపాడు గ్రామంలో పరిష్కార దిశగా కీలక అడుగు పడింది. జల జీవన్ మిషన్ పథకం కింద బెన్నవరం పంచాయతీ పరిధిలోని పినపాడులో 20 వేల లీటర్ల సామర్థ్యం గల త్రాగునీటి నిల్వ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ బచ్చులి సన్యాసమ్మ కార్యక్రమానికి హాజరై నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ పెద్దలు, మహిళల సమక్షంలో సాంప్రదాయ పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సన్యాసమ్మ మాట్లాడుతూ గతంలో త్రాగునీటి సమస్యపై సరైన దృష్టి లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇకపై అలాంటి పరిస్థితులు తలెత్తకుండా పటిష్ఠ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వేసవి కాలంలో నీటి కొరత మరింత పెరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ అత్యంత అవసరమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామంలోని మహిళలు, వృద్ధులు త్రాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఊటగడ్డలు, చెరువులపై ఆధారపడాల్సిన దుస్థితి కొనసాగుతోందని, ట్యాంక్ నిర్మాణం పూర్తయిన తరువాత ఆ కష్టాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధి చేసిన త్రాగునీరు అందేలా పైప్‌లైన్ వ్యవస్థను విస్తరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎటువంటి రాజీ లేకుండా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి తక్కువ సమయంలోనే ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్ట్‌తో గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కొత్త దశలోకి ప్రవేశిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకుడు పూజారి నారాయణమూర్తి, స్థానిక నాయకులు సతీష్, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి దిశగా మరిన్ని పనులు చేపట్టాలని ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# 95వ భగత్ సింగ్ వర్ధంతి నిర్వహించుకున్న గిరిజన సంఘం నాయకులు!



**పెదబయలు మర్చి 23)(తెలుగు రాష్ట్రం ప్రతి నిది ):** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం పెదబయలులో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు బొండా గంగాధర జంపరంగి సునీల్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ ధైర్యంగా చిరునవ్వుల తో ఉరి కంభం ఎక్కుతూ మలాంటి వాడికి ఉరితీస్తే వేల గొంతులు పుట్టుకొని వస్తాది ఉద్యమాలు ఎవరు ఆపేతరం లేదని భగత్ సింగ్ సుఖదేవ్ గురుదేవ్ మాట్లాడుతూ తన ప్రాణాలకు లెక్కచేయకుండా ప్రాణాన్ని ప్రజల కోసం అర్పించిన భగత్ సింగ్ సుఖ దేవి గురుదేవ్ 95 సంవత్సరాలు పూర్తవుతున్న బడుగు బలహీన వర్గాల పీడిత ప్రజల కోసం భగత్ సింగ్ సుఖదేవ్ గురుదేవ్ స్ఫూర్తితో నేటి యువత ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోద వరదీప్ మహిళలు పాల్గొన్నారు.

# అడవిలో విష సారా గుట్టు ఛేదన...జలగలగడ్డలో నాటు సారా బట్టీలు బూడిద!

**-ఏజెన్సీ అటవీ అంతర్భాగంలో అక్రమ మద్యం తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ దాడులు.- వందల లీటర్ల పులిసిన బెల్లపు ఊట ధ్వంసం...భారీగా పరికరాల స్వాధీనం.- ప్రాణాలకు ముప్పు తెచ్చే నాటు సారాపై కఠిన హెచ్చరికలు...నిందితుల కోసం గాలింపు.-చింతపల్లి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్చార్జి ఎస్ఐ రహీమ్.**






**చింతపల్లి, మార్చి 23 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఏజెన్సీ ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న నాటు సారా దందాపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపింది. జలగలగడ్డ అటవీ అంతర్భాగంలో సోమవారం నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన సారా బట్టీలను పూర్తిగా ధ్వంసం చేసి, పెద్ద ఎత్తున పులిసిన బెల్లపు ఊట, నాటు సారా తయారీ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని లమ్మసింగి (కొర్రుబయలు) గ్రామానికి చెందిన కొందరు దట్టమైన అడవిని అడ్డాగా చేసుకుని నాటు సారా తయారీకి శిబిరాలు ఏర్పాటు చేసి అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఇన్‌చార్జి ఎస్.కె. రహీమ్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం, చింతపల్లి పోలీస్ శాఖతో కలిసి సంయుక్తంగా దాడులు చేపట్టింది. అటవీ మార్గాల్లో కిలోమీటర్ల మేర నడక సాగించి చేరుకున్న అధికారులు అక్కడ జరుగుతున్న అక్రమ కార్యకలాపాలను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేయడంతో సారా తయారీదారులు అడవిలోకి పరారయ్యారు. సంఘటనా స్థలంలో నాటు సారా తయారీకి భారీగా సిద్ధం చేసిన పులిసిన బెల్లం మిశ్రమం, నాటు సారా నిల్వలు, డ్రమ్ములు, కుండలు, గొట్టాలు వంటి పరికరాలను ధ్వంసం చేయడంతో పాటు కొంత సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం వందల లీటర్లకు పైగా నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను అక్కడే నిర్వీర్యం చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తయారీ పూర్తిగా చట్ట విరుద్ధమని, అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారయ్యే ఈ మద్యం ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. ఇలాంటి సారాలో ప్రమాదకర రసాయనాలు కలిసే అవకాశం ఉండటంతో, దీనిని సేవించడం వల్ల కంటి చూపు కోల్పోవడం, కాలేయ సమస్యలు, నాడీ సంబంధిత వ్యాధులు, తీవ్రమైన విషబాధలు, మరణాలకూ దారితీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, పరారీలో ఉన్న నిందితులను త్వరలోనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అడవుల్లో జరుగుతున్న ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఎన్. రాంబాబు, కుమార్, డి. రవితేజ, జి. చంద్రరావు తదితరులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కమిటీ ఆధ్వర్యంలో మెగా జంతువు ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు






**పెదబయలు మర్చి 23(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)** అల్లూరి జిల్లా పెదబయలు మండలం లో మండలంలోని అడుగులపుట్టు గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో మెగా జంతు ఆరోగ్య శిబిరం ఘనంగా నిర్వహించారు . అరకు వ్యాలీ చైర్మన్ లక్ష్మి అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లక్ష్మి రైతులకు పశుపోషణపై అవగాహన పెంచడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయని, సమయానికి టీకాలు, సరైన పోషణ, వేసవి నిర్వహణపై జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న పశు సంవర్ధక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో మొత్తం 126 పశువులకు ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ టీకాలు వేయగా, 80 గొర్రెలు మేకలకు డీవర్మింగ్ నిర్వహించారు. అదేవిధంగా 40 పక్షులకు ఫౌల్‌పాక్స్ టీకాలు అందించారు. మల విశ్లేషణ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే వేసవి కాలంలో పశువుల సంరక్షణ, కాలానుగుణ వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వరహాలమ్మ , మాజీ ఎంపీపీ కొండయ్య , మార్కెట్ మెంబర్ భాస్కర్ రావు , అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కిషోర్ , జిల్లా డాక్టర్ కరుణాకర్ , సెక్రటరీ జగనన్న , సర్పంచ్ , అలాగే డిపార్ట్‌మెంటల్ స్టాఫ్ (గూనాూం, 1962 టీమ్, జూణణూ టీమ్) గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జలగలగడ్డ రోడ్డుకు రెడ్ సిగ్నల్...గుట్టల్లో నాటు సారా సామ్రాజ్యం గుట్టురట్టు!

**- బెల్లపు పులుపుతో బట్టబయలైన అక్రమ బట్టీల బాగోతం.- రహదారి వేస్తే సారా కేంద్రాలు బయటపడతాయనే భయం...దుండగుల అడ్డంకులు.- జలగలగడ్డ--కొర్రుబయలు మధ్య ఉద్రిక్తతలు...గ్రామంలో తగాదాలు తీవ్రం.**





**చింతపల్లి, మార్చి 23 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** అల్లూరి జిల్లా చింతపల్లి మండలంలోని జలగలగడ్డ గ్రామానికి ప్రతిపాదిత రహదారి నిర్మాణం చుట్టూ సంచలనాత్మక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గ్రామానికి రహదారి వేస్తే అటవీ గుట్టల మధ్య సాగుతున్న అక్రమ నాటు సారా తయారీ కేంద్రాలు బట్టబయలు అవుతాయనే భయంతో కొందరు దుండగులు కావాలనే అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూములు ఇవ్వొద్దంటూ గ్రామంలో విభేదాలు రేకెత్తించడం, జలగలగడ్డ--కొర్రుబయలు గ్రామాల మధ్య ఉద్రిక్తతలు పెరగడం, తగాదాలు చోటుచేసుకోవడం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఎక్సైజ్ దాడులతో వెలుగులోకి నాటు సారా బట్టి గుట్టు బట్టబయలు.చుట్టుపక్కల గ్రామాల సమాచారం మేరకు చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఇటీవల అటవీ ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు నిర్వహించగా గుట్టల మధ్య భారీ స్థాయిలో నాటు సారా తయారీ స్థావరాలు బయటపడ్డాయి. కాలువ ఒడ్డు, గుట్టల మధ్య పెద్ద బండరాళ్లను ఆశ్రయంగా చేసుకుని దాచిపెట్టిన డ్రముల్లో పులిసిన బెల్లపు ఊట నిల్వ ఉంచి సారా తయారీ కొనసాగిస్తున్నట్టు అధికారులు గుర్తించారు. వందల లీటర్ల పులిసిన మిశ్రమాన్ని అక్కడికక్కడే ధ్వంసం చేయడంతో పాటు తయారీ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. అటవీ గుట్టలను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ అక్రమ వ్యాపారం విస్తృత స్థాయిలో కొనసాగుతున్నట్టు ఈ దాడులు స్పష్టం చేశాయి. రహదారి లేక ప్రజల అద్వాన దుస్థితి.గ్రామానికి రహదారి లేకపోవడం ప్రజల జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. అత్యవసర వైద్య సేవలు అందక గర్భిణులు, రోగులు ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షాకాలంలో మార్గాలు పూర్తిగా దెబ్బతిని రాకపోకలు నిలిచిపోవడంతో గ్రామం ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు కోసం దీక్షలతో గ్రామస్తులు పోరాటం.ఈ నేపథ్యంలో జలగలగడ్డ గ్రామస్తులు గత రెండు వారాలుగా పాడేరు ఐటిడిఏ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తూ రహదారి నిర్మాణం తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. భూసేకరణ, మార్గరేఖలపై వెంటనే నిర్ణయం తీసుకుని పనులు ప్రారంభించాలని కోరుతున్నారు.రాజకీయ కోణం...ఆరోపణల దుమారం.ఇదిలా ఉండగా, రహదారి నిర్మాణంపై ఆలస్యం జరుగుతుండటంపై గ్రామస్తుల్లో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది. అభివృద్ధికి అడ్డుగా నిలుస్తున్న అక్రమ నాటు సారా తయారీపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కొన్ని వర్గాలు వెనకుండి దుండగులను ప్రోత్సహిస్తూ వివాదాలను రెచ్చగొడుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.అధికారుల హామీలు...త్వరలో రోడ్డు..ఈ పరిణామాల నేపథ్యంలో అల్లూరి జిల్లా ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించి భూసేకరణ, రహదారి మార్గరేఖలపై సమీక్ష నిర్వహించారు. అక్రమ నాటు సారా కేంద్రాలపై ఉక్కుపాదం మోపుతూ, గ్రామానికి రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధి కోసం రహదారి అత్యవసరమని, అక్రమ కార్యకలాపాలకు చెక్ పెట్టి శాంతి భద్రతలు కాపాడాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వచ్చి జలగలగడ్డ గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# ఘాట్ మలుపులో బ్రేక్ ఫెయిల్...

**బోల్తా పడిన అంబులెన్స్--నలుగురికి తీవ్ర గాయాలు.**



**చింతపల్లి, మార్చి 23 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** గూడెం కొత్తవీధి మండలంలోని జర్రెల ఘాట్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన అంబులెన్స్ ప్రమాదం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగించింది. అత్యవసర వైద్యసేవల కోసం రోగిని తరలిస్తుండగా అంబులెన్స్ అదుపుతప్పి బోల్తా పడటంతో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పింది. జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వైద్యుడు మణిదీప్ తెలిపిన వివరాల ప్రకారం, లక్ష్మి అనే రోగిని మెరుగైన చికిత్స కోసం చింతపల్లి ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలిస్తున్నారు. ఘాట్ రోడ్డులోని ప్రమాదకర దిగువ మలుపు వద్దకు చేరుకునే సరికి అంబులెన్స్ బ్రేకులు అకస్మాత్తుగా పనిచేయకపోవడంతో డ్రైవర్ వాహనాన్ని అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా ప్రయత్నించాడు. అయితే వాహనం వేగం తగ్గకపోవడంతో నియంత్రణ తప్పి రోడ్డుపక్కకు ఒరిగి బోల్తా పడింది. ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న లక్ష్మి, చిన్నారావు, సీతమ్మ, రూపలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే సమీప గ్రామాల ప్రజలు సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్‌లో చిక్కుకున్న వారిని బయటకు తీశారు. కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగినప్పటికీ, స్థానికుల సహకారంతో పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం క్షతగాత్రులను మరో వాహనంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు అత్యవసర చికిత్స అందిస్తున్నారు. గాయాలు తీవ్రంగా ఉన్నప్పటికీ ప్రస్తుతం ఎవరికీ ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన జరిపి కేసు నమోదు చేశారు. అంబులెన్స్ సాంకేతిక లోపాలపై, ముఖ్యంగా బ్రేక్ వ్యవస్థపై విచారణ కొనసాగుతోంది. ఘాట్ రోడ్లలో వరుసగా జరుగుతున్న ప్రమాదాల నేపథ్యంలో వాహనాల ఫిట్‌నెస్‌పై కఠిన తనిఖీలు చేపట్టాలని, ప్రమాదకర మలుపుల వద్ద రక్షణ గోడలు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. అత్యవసర సేవల కోసం వినియోగించే అంబులెన్స్‌ల నిర్వహణపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అభిప్రాయపడుతున్నారు.

4




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

మంగళవారం 24 మార్చి 2026

## లక్ష్మి ఐ టి ఐ కాలేజ్ నందు షహీద్ దివాస్ కార్యక్రమం




**పి. గన్నవరం (తెలుగు రాష్ట్ర విలేకరి )**

మేరా యువ భారత్ డాక్టర్ బి ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా (గతంలో నెహ్రూ యువ కేంద్రం), భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ పి .గన్నవరం ,లక్ష్మి ఐ టి ఐ కాలేజ్ నందు షహీద్ దివాస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా డిప్యూటీ ఎంపీడీఓ. పి.సూర్యనారాయణ మూర్తి ,ఎంపీడీఓ , పి. సాయి బాబు గారు,(ఎంపీపీ ) గషహీద్ దివస్ (అమరవీరుల దినోత్సవం), 1931 మార్చి 23న లాహోర్ జైలులో బ్రిటీష్ వారిచే ఉరితీయబడిన విప్లవ వీరులు భగత్ సింగ్, సుఖ్‌దేవ్ థాపర్ మరియు శివరామ్ రాజ్‌గురుల త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 23న జరుపుకుంటారు. దేశ స్వాతంత్ర్యం కోసం వారు చేసిన చిరస్మరణీయ బలిదానాన్ని దేశం మొత్తం స్మరించుకుంటుంది. తదుపరి ర్యాలీ చేయడం జరిగింది అలాగే కార్యక్రమం + ఉమా మహేశ్వరరావు, అలాగే లక్ష్మి గారు ఐ టి ఐ కాలేజ్ ప్రిన్సిపాల్ వి ఎస్ ఎన్ మూర్తి గారు ఈ కార్యక్రమం జరిపించిన మై భరత్ వాలంటీర్ , జి.బేబీ సరోజినీ ఇందులో పాల్గొనడం జరిగింది

## దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు

### -రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**పి. గన్నవరం (తెలుగు రాష్ట్ర విలేకరి )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలం ఎమ్మెల్యే వారి క్యాంప్ కార్యాలయం వద్ద శెట్టిబలిజ జాతిపిత కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించిన పి. గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ, శెట్టిబలిజ సమాజ అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. పలు మంది నాయకులు మాట్లాడుతూ, ఆయన చూపిన మార్గం నేటి తరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇది శెట్టిబలిజల చరిత్రలో ఒక చారిత్రక ఘట్టమని తెలిపారు. 1853 మార్చి 23న అమలాపురం సమీపంలోని బోడసకుర్రులో జన్మించిన దొమ్మేటి వెంకటరెడ్డి గారు 1920లో 'శెట్టిబలిజ' పేరును ఖరారు చేసి సంఘాన్ని స్థాపించడం ద్వారా సమాజానికి దిశానిర్దేశం చేశారని వివరించారు. ఆయన సేవలు తరతరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.అలాగే, శెట్టిబలిజల పట్ల ఉన్న అభిమానం కారణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. దీనికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పూర్తి సహకారం అందించడం శుభపరిణామమని తెలిపారు.ఈ నిర్ణయం వల్ల శెట్టిబలిజ సమాజానికి మరింత గౌరవం దక్కుతుందని, యువతలో చైతన్యం పెరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అందరూ సంకల్పం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, జనసైనికులు, శెట్టిబలిజ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

## భగత్ సింగ్ స్ఫూర్తిగా ఉద్యమించాలి

### - పి డి ఎస్ యు పిలుపు - 95వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు




**అమలాపురం మార్చి 23(తెలుగురాష్ట్రం న్యూస్)**

భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరులు అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం స్థానిక కొంకాపల్లి ఎస్సీ హాస్టల్లో కొవ్వొత్తులు వెలిగించి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు మాట్లాడుతూ విద్యార్థి దశలో అతి చిన్న వయసులో ఈ దేశంలో పరాయి పాలన పోవాలని స్వేచ్ఛ స్వతంత్రం సిద్ధించాలని నవ్వుతూ ఉరికంబాన్ని ఎక్కిన భగత్ సింగ్ రాజ్ గురు సుక్ దేవ్ లను స్ఫూర్తిగా తీసుకొని నేడు సమాజంలో జరుగుతున్న అవినీతి అన్యాయాలపై విద్యార్థులు ఉద్యమించాలని దేశభక్తిని పెంపొందించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు నేటి పాలక ప్రభుత్వాలు భగత్ సింగ్ లాంటి అమరవీరుల ఆశయాలను తుంగలో తొక్కి దేశాన్ని దేశ సంపదను స్వదేశీ విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నారని ఆరోపించారు భగత్ సింగ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దోపిడీ పీడనలకు మరియు కుల మతోన్మాదానికి వ్యతిరేకంగా సమ సమాజ స్థాపనకు ఉద్యమించాలని కోరారు ఈ కార్యక్రమంలో బి ప్రతాప్ వి రమణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రొక్కాల వారి ఓణీలవేడుకు హాజరైన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, మార్చ్ 23 తెలుగు రాష్ట్రం న్యూస్**

బోడసకుర్రు గ్రామంలో జరిగిన రొక్కాల వారి ఓణీల వేడుకకు హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే అయితే బత్తుల ఆనందరావు

# రాష్ట్ర పండగగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి

### -బి.సి.లకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం."-మోదీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు పాలభిషేకం చేసిన ఎమ్మెల్యే, శెట్టి బలిజ నాయకులు-"కోనసీమ విద్యా ప్రదాతకు నీరాజనం - బి.సి.ల సంక్షేమమే మా లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందరావు







**అమలాపురం,, మార్చి 23: తెలుగు రాష్ట్రం న్యూస్**

వెనుకబడిన తరగతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, శెట్టిబలిజ జాతిపిత దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని లి'రాష్ట్ర పండుగ'లిగా ప్రకటించడం బి.సి.ల పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అమలాపురం ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు అన్నారు.సోమవారం అమలాపురం హైస్కూల్ సెంటర్ వద్ద దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు శెట్టిబలిజ సామాజిక వర్గ ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొని.. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ: యువగళం పాదయాత్రలో బి.సి.ల కష్టాలను స్వయంగా చూసిన మంత్రి నారా లోకేష్ , అప్పట్లో ఇచ్చిన హామీని నేడు నెరవేర్చారని కొనియాడారు.దొమ్మేటి వారి సేవలను గుర్తించి, రాష్ట్ర పండుగగా నిర్వహించడం ద్వారా శెట్టిబలిజ సామాజిక వర్గానికి సముచిత గౌరవం లభించిందన్నారు. నాడు దొమ్మేటి వారు కోనసీమలో విద్యకు వేసిన పునాదిని, నేడు చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కృషి చేస్తున్నారని గుర్తుచేశారు.కూటమి ప్రభుత్వం ఎప్పుడూ బి.సి.లకు వెన్నెముకగా ఉంటుందని, సామాజిక న్యాయం కేవలం మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, పవన్ కళ్యాణ్ గారి సహకారంతో కోనసీమ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దొమ్మేటి వెంకటరెడ్డి చూపిన మార్గంలో పయనిస్తూ, సామాజిక న్యాయం మరియు విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, శెట్టిబలిజ సంఘ ప్రతినిధులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ను ముట్టడించిన దళిత సంఘాలు...

### -కుందాలపల్లి ఘటనలో దోషులను వెంటనే అరెస్ట్ చేయాలంటూ ఛలో కలెక్టరేట్..-బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ కలెక్టర్‌కు దళితుల ఫిర్యాదు-తరలివచ్చిన దళిత సంఘ నేతలు, దళితులు..

**అమలాపురం మార్చి 23(తెలుగురాష్ట్రం న్యూస్)**




దళితులను కుల వివక్ష చూపుతూ చనిపోయిన వ్యక్తి మృదేహాన్ని ప్రభుత్వం నిర్మించిన రోడ్డు వెంబడి తీసుకెళ్లకుండా అడ్డుకుని దాడికి పాల్పడిన అగ్రవర్ణాల వారిని ఇంతవరకు ఎందుకు అరెస్ట్‌చేయలేదంటూ దళితు సంఘాల ఆధ్వర్యంలో వందలాది మంది దళితులు సోమవారం అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాఫిర్యాదుల వేదికకు ఫిర్యాదు చేసేందుకు తరలివచ్చారు.వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ ఆధ్వర్యంలో విదసం నాయకుడు బూసి వెంకట్రావు, డీబీఎంఎస్ జాతీయ కన్వీనర్ కొంకి రాజామణి, మాలమహానాడు నాయకులు పెయ్యల పరశురాముడు, జల్లి శ్రీనివాసరావు, రేవు తిరుపతిరావు, గిడ్ల వెంకటేశ్వరరావు, శెట్టిబత్తులు తులసీరావు, బీఎస్పీ ఇంచార్జ్ పొలమూరి మోహన్ తదితర ప్రజాసంఘాల నాయకులు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈనెల 16న పి.గన్నవరం మండలం కుంధాలపల్లి గ్రామంలో దళితుని శవాన్ని ప్రధాన రోడ్డు మార్గం గూండా తీసుకెళ్తున్న క్రమంలో కొంత మంది కాపు సామాజికవర్గానికి చెందిన వారు అడ్డుకుని గొడవకు దిగడం విధితమే.. దీనిపై దళితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఆరోపిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో పి.గన్నవరం పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. ఆరోజు పోలీసులు ఇచ్చిన హామీ మేరకు పది మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడంతో నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్‌తో లిఛలో కలెక్టరేట్‌కులి పిలుపునిచ్చిన నేపథ్యంలో అధిక సంఖ్యలో అమలాపురం కలెక్టర్ కార్యాలయానికి దళితులు తరలివచ్చారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతికి ఈ కేసులో పది మంది నిందితులపై కేసులు నమోదు చేసినప్పటికీ ఇంతవరకు అరెస్ట్ చేయలేదని, స్థానిక ఒక యువకుడిని అంతుచూస్తామని బెదరింపులకు పాల్పడుతున్నారని వివరించారు. అంతే కాకుండా దళిత పేటకు తాగునీరు అందడం లేదని ఇదంతా ఉద్దేశ్యపూర్వకంగానే అడ్డుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై స్పందించిన జాయింట్ కలెక్టర్ సంబందిత అదికారులతో మాట్లాడారు. తక్షణ చర్యలకు ఆదేశించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లిన దళిత నేతలు జిల్లా ఎస్పీ రాహుల్‌మీనాను కలిసి ఇదే అంశంపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వీసీకే పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ మాట్లాడుతూ ఆధునిక కాలంలో అదికూడా కులవివక్షకు పాల్పడుతూ అంతియాత్రను అడ్డుకోవడం అత్యంత అమానవీయ చర్య అన్నారు. ఇంత దారుణమైన సంఘటన జరిగినా ఇంతవరకు జిల్లా కలెక్టర్ కానీ, ఎస్పీ కానీ ఆ గ్రామంలో ఎందుకు పర్యటించలేదని ప్రశ్నించారు. ఈ ఘటనలో దోషులను రిమాండ్ విధించే వరకు ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. విదసం నేత బూసి వెంకట్రావు మట్లాడుతూ దళితులపై వరుస దాడులు జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు కఠినంగా చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. దోషులను వెంటనే అరెస్ట్ చేయకుంటే రాష్ట్ర ఉద్యమాన్ని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా చంద్రశేఖర్, కుంచే బాబులు, నక్కా సంపత్, కోట హనుమంతరావు, చింతా రామకృష్ణ, బొంతు రాజేంద్ర ప్రసాద్,మెండు డేవిడ్ అంబేడ్కర్, సాపే రమేష్, పులిదిండి రాజేష్,బూసి రాంబాబు,వాకపల్లి హరీష్, మోకా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యెంట్రుకోనలో వాటర్ ట్యాంక్ క్వాయర్ మ్యాట్ బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

### -ప్రజల ప్రాథమిక అవసరాలు తీర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే ఆనందరావు





**అమలాపురం, మార్చ్ 23 తెలుగు రాష్ట్ర న్యూస్**



సోమవారం అల్లవరం మండలం యెంట్రుకోన గ్రామంలో నూతనంగా నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంక్ లను క్వాయర్ మ్యాట్ తో నిర్మించిన బీటీ రోడ్ ను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా చూసేందుకు ప్రతి ఇంటికి శుద్ధమైన మంచినీటిని అందించేందుకు ఈ వాటర్ ట్యాంకులను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రతి గ్రామంలో రోడ్లు డ్రైనేజీ మరియు తాగు నీటి వసతులను యుద్ధ ప్రాతిపదికన మెరుగుపరుస్తున్నామని ఆయన తెలిపారు అదే విధంగా కొలసితి నీటి వల్ల వచ్చే వ్యాధుల నుండి ప్రజలను రక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు అలాగే అత్యాధునిక ఫైర్ మాట్ సాంకేతికతతో నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు భారీ వర్షాలకు కూడా దెబ్బతినకుండా ఎక్కువ కాలం నిలుస్తాయని తెలిపారు కోనసీమలో సమృద్ధిగా లభించే కొబ్బరి పీచు సాంకేతికతను రోడ్ల నిర్మాణంలో వాడడం వల్ల పర్యావరణానికి వేలు జరగడమే కాకుండా రోడ్ల నాణ్యత కూడా పెరుగుతుందన్నారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామానికి తారు రోడ్లు సిమెంట్ రోడ్లు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అల్లవరం మండలం కూటమి నాయకులు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు సర్పంచ్ మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు







## దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుసరణీయం

**-ఎంపీ సానా సతీష్ కార్యాలయం లో దొమ్మేటి జయంతి వేడుకలు**



**కాకినాడ, మార్చి 23 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):** విద్యావేత్త, సామాజిక సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలు అనుసరణీయమని టీడీపీ నాయకులు నులుకుర్తి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. రాజ్యసభ ఎంపీ సానా సతీష్ కార్యాలయం లో అయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వాహంచారు.దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా కార్యాలయ ఇంచార్జి మేకా లక్ష్మణమూర్తి అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టిబలిజ సమాజంలో విద్యాభివృద్ధికి, ఐక్యత కోసం విశేషంగా కృషి చేశారన్నారు. కోనసీమ ప్రాంతంలో విద్యాభివృద్ధికి పలు పాఠశాలలు స్థాపించారన్నారు. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించారని, శెట్టిబలిజ జాతిపితగా ప్రఖ్యాతి చెందారన్నారు. 19వ శతాబ్దం తొలినాళ్లలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మరో హామీ నెరవేర్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దమ్ము నూకరాజు, నారాయణ, దుర్గాప్రసాద్, గింజల శ్రీనివాస్ , నీలకంఠం తదితరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో మతోన్మాదాన్ని యుద్ధన్మాదాన్ని వ్యతిరేకంగా పోరాడండి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు -అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలంటూ సిపిఐ ఏఐటీయూసీ నిరసన ప్రదర్శన**




**కాకినాడ, మార్చి 23:( తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):** స్వాతంత్ర సమరయోధులు విప్లవ వీర యువ కిశోరం సర్దార్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా నేటి యువత ఆయన స్ఫూర్తితో మతోన్మాదాన్ని యుద్మాదాన్నీ సామ్రాజ్యవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు.సోమవారం సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని నగరంలో ప్రదర్శన నిర్వహించారు స్థానిక పి ఆర్ భవనం నుండి ప్రారంభమైన ప్రదర్శన సాంబమూర్తి నగర్ ప్లే ఓవర్ కల్పనా సెంటర్ మీదుగా పోస్ట్ ఆఫీస్ వరకు చేరుకుంది అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ సామ్రాజ్యవాద మతోన్మాద దుష్టశక్తులకు భగత్ సింగ్ సింహ స్వప్నంలా మారారని ఆయన కొనియాడారు.దేశ అమరవీరులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు సామ్రాజ్యవాదం ముద్దా బాద్ ఇంక్విలాబ్ జిందాబాద్ అని నినాదాలు ఇచ్చి ఉరితాడుని ముద్దాడారని ఆయన గుర్తు చేశారు.ప్రపంచ వ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం ప్రత్యేకించి డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధికారశీ లోకి వచ్చిన తర్వాత ఆయన ప్రపంచాన్ని బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు వెనుజులా దేశం పై దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడిని మరియు ఆయన భార్యను నిర్బంధించి వారిని అమెరికాకు తీసుకొచ్చి అమెరికన్ చట్టాల ప్రకారం శిక్షిస్తానని జైల్లో పెట్టారని అదేవిధంగా గత 24 రోజులుగా అమెరికా ఇజ్రాయిల్ దేశాలు పెద్ద ఎత్తున ఇరాన్ పై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. పెద్ద ఎత్తున యుద్ధాన్ని ప్రారంభించారని మధు అన్నారు అందరినీ బెదిరించే స్థాయికి వచ్చారు. ఈరోజు ప్రపంచమంతా గగ్గోలు పెడుతున్నదిని అమెరికన్ పౌరుల్లో కూడా 38 శాతమే యుద్ధానికి మద్దతుగా ఉన్నారు మిగతా 62% మంది యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు అయినా సరే ఆయన యుద్ధాన్ని కొనసాగిస్తున్నారని పైగా ఇప్పుడు క్యూబాను బెదిరిస్తున్నారని క్యూబాను ఆర్థికంగా దిగ్బంధనం చేసి, వారికి డీజిల్ లేకుండా, విద్యుత్తు లేకుండా చేశారని ఆరోపించారు వారికి సరైన ఆహారం లేకుండా చివరకు మందులు కూడా దొరకని పరిస్థితి కల్పించారని కరోనా సమయంలో క్యూబా తమ దేశ డాక్టర్లను ప్రపంచ దేశాలకు పంపించి వైద్య సేవలు అందిస్తే ఇవాళ అలాంటి దేశంలో కూడా మందులు కూడా లేకుండా ప్రజలు ఆందోళన చెందే పరిస్థితిని కల్పించారని క్యూబా దేశం పై దాడి చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు ఇటీవల ప్రపంచంలో ఏనాడు లేని విధంగా ఉద్రిక్తతలు పెంచి, పోషించి అమెరికన్ సామ్రాజ్యవాదం నిసిగ్గుగా దేశాలపై దాడులు చేస్తున్నారని దాడులు దుర్మార్గాలు జరుగుతూ ఉంటే మన దేశ ప్రధాని మరియు భారత ప్రభుత్వం కనీసం ఈ దాడులను మానవత్వం గానైనా ఖండించలేని దిక్కుతోచని స్థితిలో ఉందంటే ఇంతకంటే సిగ్గుచేటున విషయం మరొకటి లేదని మధు అన్నారు అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపితంగా ప్రజలంతా కుడా పోరాడుతున్న తరుణంలో దేశంలో యువత ముందుకు రావాలని మధు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు అప్పల రాజు, పద్మ, రామయ్య కుమారి తదితరులు పాల్గొన్నారు

## బీసీల హక్కులను పరిరక్షించాలి

**- ఏప్రిల్11న విజయవాడలో నిరాహార దీక్ష -జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన బీసీవై పార్టీ నేతలు- బీసీవై పార్టీ పీఏసీ సభ్యులు వడ్డీ మల్లికార్జున్**



**రాజమహేంద్రవరం, మార్చి 23 :** న్యాయపరమైన బీసీల హక్కులను పరిరక్షించాలంటూ బిసివై పార్టీ రాజమహేంద్రవరం సిటీ కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు బిసివై పీఏసీ సభ్యులు వడ్డీ మల్లికార్జున ప్రసాద్ వినతిపత్రం అందజేశారు. బిసివై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల మేరకు సోమవారం బొమ్మూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం బిసివే పార్టీ పీఏసీ సభ్యులు వడ్డీ మల్లికార్జున ప్రసాద్ మాట్లాడుతూ సుమారు ఐదు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ బీసీలను పరిరక్షించే అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఈ విషయమై ఏప్రిల్ 11న విజయవాడలో ఆమరణ నిరాహార దీక్షకు సమయుక్తం కానున్నమని బీసీవై పార్టీ పిఏసి సభ్యులు వడ్డీ మల్లికార్జున ప్రసాద్ పేర్కొన్నారు. పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ ఆదేశాల వరకు రాష్ట్రంలో 29 జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రం అందజేయనున్నమన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసి సభ్యులు అత్తిలి రాజు, బీసీవై పార్టీ మహిళా నాయకురాలు నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రజల్లో మరింత అవగాహన

**-జిల్లాలో మూడు రూరల్ అన్న కేంటీన్లు- జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో ఇన్చార్జి మంత్రి నారాయణ**



**కాకినాడ, మార్చి 23( తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** కాకినాడ జిల్లా సమీక్ష కమిటీ సమావేశం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధ్యక్షతన కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్లు దాట్ల సుబ్బరాజు, యనమల దివ్య, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు నిమ్మకాయ చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, వరుపుల సత్యప్రభ, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ చైర్మన్ తోట సుధీర్, డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. జిల్లా అభివృద్ధి సమీక్షలో తొలుత గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి మంత్రికి వివరించారు. అనంతరం అజెండా ఆంశాలుగా వ్యవసాయం, ధాన్యం సేకరణ, నీటి పారుదల, ఉపాధి హామీ, గ్రామీణ నీటి సరఫరా, పురపాలన, విద్యుత్, పశు సంవర్ధక శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలపై ఇంచార్జి మంత్రి నారాయణ అధికారులతో సమీక్షించి అయా లక్ష్యాల సత్వర సాధనకు అధికారులకు కార్యాచరణలు సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో సమీక్షించిన వివిధ అంశాలను మీడియా ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా గత సీజనులో రైతులకు మద్దతు ధర కల్పిస్తూ ధాన్యం కొనుగోళ్లను విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, వచ్చే మార్కెటింగ్ సీజన్లో కూడా మరింత సమర్థవంతంగా ధాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించామన్నారు. జిల్లాలో రబీ పంటల అవసరాలకు ఈ నెలాఖరు వరకూ నీటి విడుదలకు నిర్ణయించినప్పటికీ, పంటలకు నీటి అవసరం పూర్తయినందున నీటి విడుదల ముందే ఆపి, నిర్వహణ పనుల చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించామని తెలిపారు. కాకినాడ జిల్లాలో పట్టణ ఆవాసాల్లో మొత్తం 1,70,523 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 28,223 కుటుంబాలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం పౌర సేవలను ప్రజల అరచేతిలోకి తెస్తూ అమలు చేస్తున్న వాట్సాప్ గవర్నెన్స్ గురించి అవగాహన పొంది, వినియోగిస్తున్నారని, సౌలభ్యవంతమైన ఈ సేవలపై పట్టణాల్లో మిగిలిన కుటుంబాలతో బాటు, గ్రామీణ కుటుంబాలలో కూడా అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించేశామన్నారు. పియం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన ద్వారా కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకూ 6,763 కుటుంబాలు ఇంటి కప్పులపై సోలార్ విద్యుత్ పానెళ్ల ఏర్పాటు చేసుకున్నారని, వీటి ద్వారా 21,696 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పాదన జరుగుతోందని మంత్రి తెలిపారు. ఎస్సి, ఎస్టీ వినియోగదారులకు ఉచితంగా ఈ సోలార్ పానెళ్ల ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాలో మొత్తం 19,593 ఎస్.సి., ఎస్టీ కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకూ 524 మంది ఈ వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నారని, మిగిలిన కుటుంబాలకు సౌర విద్యుత్ పథకం ప్రయోజనాలను వివరించి లబ్దిపొందేలా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో అర్బన్ ప్రాంతాలలో ప్రస్తుతం 11 అన్న కాంటీన్లు విజయవంతంగా నిర్వహిస్తుండగా, జగ్గంపేట, తిమ్మాపురం, ఉప్పాడ కొత్తపల్లిలలో మరో మూడు గ్రామీణ అన్న కాంటీన్ల నిర్మాణాలు పూర్తయి త్వరలో ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే ఎమ్మెల్యేలు సూచనలపై కాకినాడ జిజిహెచ్లోను, పెద్దాపురం నియోజక వర్గం పరిధిలోని దివిలిలోను మరో రెండు అన్నా క్యాంటీన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించామన్నారు. జగ్గంపేట నియోజక వర్గంలో పారిశ్రామిక అవసరాల కొరకు గుర్తించిన 450 ఎకరాల భూముల అభివృద్ధికి ప్రణాళికను చర్చించి, పోలవరం ఎడమ కాల్వ నిర్మాణంలో సాయిల్ బ్యాంక్ కోసం సేకరించిన భూములను, పేదల ఇళ్ల స్థలాల కొసం వినియోగంలోకి తెచ్చే అంశంపై ఇరిగేషన్ శాఖ నుండి బదలాయింపుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరాలని నిర్ణయించామన్నారు. గత ప్రభుత్వ నిర్వాకంతో పేరుకు పోయిన లెగసీ వ్యర్థాల తరలింపు ప్రక్రియ జిల్లాలో కాకినాడ, ఏలేశ్వరం పట్టణాల్లో ఇంకా పూర్తి కావలసి ఉందని, జూన్ నెలలోపు ఈ వ్యర్థాల తొలగింపు పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డి తిప్పేనాయక్, ముఖ్య ప్రణాళికాధికారి పి త్రినాథ్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్విఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

**-అంగన్వాడీ సేవలు ఆదర్శంగా ఉండాలి-రైతన్నా మీకోసం వారోత్స వాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శిరీషాదేవి**





**రంపచోడవరం / రాజవొమ్మంగి మార్చి 23 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):** రైతులు ప్రస్తుత కాలానికి అనుగుణంగా డిమాండ్ ఆధారిత పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలంలోని శరభవరం గ్రామంలో సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ లోతా లక్ష్మణరావు ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమెకు రైతులు, గ్రామస్తులు హారతులతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని ప్రతీ రైతు ఇంటికి వెళ్లి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు అమలు పై క్షుణ్ణంగా వివరించారు. ఇప్పటికే రైతులకు అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఇంకా అర్హులైన రైతులు ఉంటే వారికి కూడా ఆ పథకం వర్తించేలా చేస్తామన్నారు. ప్రస్తుతం రైతులు కాలానుగుణంగా మార్కెట్లో గిరాకీ ఉన్న పంటలపై అవగాహన కలిగి సాగు చేయాలని సూచించారు. అలాగే అంతర పంటలతో కలిగే ప్రయోజనాలపై వివరించారు. లాభదాయక వ్యవసాయ పద్ధతులు పై ఎప్పటికప్పుడు చైతన్యం చేయాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ శాఖలపై ఉందన్నారు. బిందు సేద్యానికి ప్రభుత్వం నుంచి అందించే రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని పేర్కొన్నారు. రైతులు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వ మన్నారు. ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యదాయకమైందిమన రైతులు ప్రకృతి వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించాలని రంప చోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. శరభవరంలో సోమవారం నిర్వహించిన రైతన్నా మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్నారు. దీనిలో భాగంగా ఆమె ప్రకృతి వ్యవసాయం కొరకు ప్రభుత్వం అందించే రాయితీలపై చైతన్యం చేశారు. ప్రస్తుతం, భవిష్యత్తులో కూడా లాభదాయక వ్యవసాయం ప్రకృతి వ్యవసాయమే అన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ప్రకృతి స్టాల్ ను పరిశీలించారు. అక్కడ వారు తయారు చేసిన పలు రసాయనాలు వగైరా విధానాలపై కలిగే ప్రయోజనాలపై సిబ్బంది వివరించారు. ఆయా సేవలను గ్రామాల్లో విస్తృత పరచాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. దానిని క్షేత్రస్థాయిలో చైతన్యం చేస్తూ రైతులు వినియోగించుకునేలా వారిని చైతన్యము చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఆదర్శంగా ఉండాలిపూర్వ ప్రాథమిక విద్య, పౌష్టికాహార సరఫరాలో అత్యంత కీలకంగా ఉండే అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఆదర్శంగా ఉండాలన్నారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె వారికి పెడుతున్న ఆహార పదార్థాలు రుచిచూశారు. పిల్లలను ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఎట్టి పరిస్థితుల్లో బయటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. వారికి అందుతున్న సేవలపై ఆరా తీసి అమలుచేస్తున్న విధానాల్లో పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పలు సమస్యలపై ఆమె దృష్టిలో గ్రామస్తులు తీసుకురాగా స్పందించిన ఆమె పరిష్కారం కోసం సంబశీధిత అధికారులకి చరవాణిలో మాట్లాడి పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఇంకా గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టిలో పెడితే పరిష్కార చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఐ ఐ సి డైరెక్టర్, మండల పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, నియోజవర్గ మహిళా విభాగం అధ్యక్షులు ముప్పన సావిత్రి, తెదేపా సీనియర్ నాయకులు గణజాల తాతారావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం శెట్టి గంగాధర్ , యూనిట్ కన్వీనర్ ముప్పన మోహన్, అగ్రికల్చర్ ఏ ఓ చక్రధర్, రాజవొమ్మంగి ఎస్ ఐ లతాశ్రీ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,వి అర్ ఓ కనిగిరి మురళీ కృష్ణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ వీర యమ్మ , పలు శాఖల అధికారులు రైతులు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ ఐక్యతకు దొమ్మేటి కృషి చిరస్మరణీయం

**- శెట్టిబలిజ సంఘాలు నాయకులు**



**రాజమహేంద్రవరం, మార్చ్ 23: ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి )** ప్రఖ్యాత సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించింది. ఈ సందర్భంగా విజయవాడ నగరంలోని బెంజ్ సర్కిల్, రామవరప్పాడు రింగ్ రోడ్, కలెక్టర్ క్యాంపు కార్యాలయం సమీపంలో భారీ హోర్డింగ్స్ ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించారు.విజయవాడ శెట్టి బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలకు అధ్యక్షుడు కడలి బంగారు వెంకటేశ్వరరావు నాయకత్వం వహించగా, వైస్ ప్రెసిడెంట్ కోళ్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి కాలా రాజశేఖర్ సమన్వయం చేశారు.నగరంలోని ఆటోనగర్లోని కావేరీ లాడ్జి సమీపంలో సహా పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజ సమాజానికి పితామహుడు వంటి మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. బ్రిటిష్ పాలనలో బర్మాకు వలస వెళ్లి స్వశక్తితో షిప్పింగ్ వ్యాపారంలో రాణించి, అనంతరం మేయర్గా ఎదిగిన విషయాన్ని గుర్తుచేశారు. నైట్ స్కూల్స్, సంక్షేమ సంఘాలను స్థాపించి విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.స్వదేశానికి తిరిగి వచ్చాక బోడసకుర్రు జమిందారుగా పనిచేస్తూ స్వాతంత్ర్య సమరంలో పాల్గొని పలు విద్యాసంస్థలను స్థాపించారని పేర్కొన్నారు. సమాజ గౌరవాన్ని పెంచేందుకు "శెట్టి బలిజ" అనే గౌరవప్రదమైన పేరును ప్రవేశపెట్టి, ప్రభుత్వ రికార్డుల్లో కూడా అదే పేరు నమోదు చేయాలని సూచించిన దూరదృష్టి గల నాయకుడని వివరించారు.ఈ కార్యక్రమంలో మట్టపర్తి ఉమామహేశ్వరరావు, కోడి కనకాచలం, బొక్క సత్యనారాయణ, కుక్కల నాగేశ్వరరావు, కండిబోయిన వీర వెంకట సత్యనారాయణ, పితాని శ్రీనివాస్, బొక్క శ్రీనివాస్, జుత్తిగ రాంబాబు, జుత్తిగ నరసింహమూర్తి, కొవ్వూరి విజయ్ కుమార్, గుబ్బల వెంకటేశ్వరరావు, గుబ్బల వెంకట దుర్గాప్రసాద్, దొంగ శ్రీనివాస్ (వాసు), వీరవల్లి వెంకటదుర్గారావు, కోళ్ల నాగరాజు, కాలా వెంకట దుర్గారావు, గీసాల శివశంకర్, కోళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తేడు పరిధిలో కోడిపందాలు, పేకాట శిబిరాలపై పోలీసుల దాడి..

**-పట్టుబడిన నగదు,వాహనాల మాయం..-ఉన్నత స్థాయి విచారణకు ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్..**



**రంపచోడవరం,మార్చి23(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** ఏజెన్సీ ప్రాంతమైన గుర్తేడు పరిధిలో ఇటీవల జరిగిన కోడిపందాలు, పేకాట శిబిరాల వ్యవహారం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలకు నెలవైన గిరిజన ప్రాంతాల్లో ఇటువంటి నీచమైన జూద సంస్కృతిని ప్రవేశపెట్టి, యువతను పెడదోవ పట్టిస్తున్న శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు డిమాండ్ చేశారు. ఇంత భారీ స్థాయిల కోడిపందాలు, పేకాట శిబిరాలు జరుగుతుంటే స్థానిక పోలీసులకు సమాచారం లేకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటి.?అధికారుల కనుసన్నల్లోనే ఇవి జరుగుతున్నాయని భావించాల్సి వస్తోంది.దాడి జరిగిన సమయంలో లక్షలాది రూపాయల నగదు చేతులు మారినట్లు స్పష్టమైన సమాచారం ఉంది.అయితే మీడియా ముందు కేవలం స్వల్ప మొత్తాన్ని మాత్రమే చూపడం వెనుక ఉన్న కారణాలేంటి.? మిగతా సొమ్ము ఎక్కడికి పోయింది.? పట్టుబడిన అనేక వాహనాలను ఎవరి ఒత్తిడితో విడిచిపెట్టారు.ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా ఎస్పీ స్వయంగా స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపించాలి.అవినీతికి పాల్పడిన లేదా జూదగాళ్లకు సహకరించిన అధికారులపై తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనీ, అమాయక గిరిజన యువతను ఆకర్షించి,వారిని వ్యసనాల పాలు చేస్తున్న ఇటువంటి ముఠాల వెనుక ఉన్న అసలు సూత్రధారులను కనుగొనాలనీ, ఆయన డిమాండ్ చేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చూడాలనీ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత రామారావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.







తెలుగురాష్ట్రం
దినపత్రిక

## ఎంపీ పుట్టా మహేష్‌పై రాజకీయ కుట్ర: టీడీపీ నేతలు





**టి నర్సాపురం :మార్చి:23 ( తెలుగు రాష్ట్రం విలేఖరి )**

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేక, ఆయనను అప్రతిష్ఠ పాలు చేసేందుకు తెరవెనుక భారీ కుట్ర జరుగుతోందని టీడీపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కాల్నిడి రాంబాబు వ్యాఖ్యనించారు.మండల పరిధిలోని వేపుగుంట గ్రామంలో నిర్వహించిన సభలో ఆయన ప్రత్యర్థులపై నిప్పులు చెరిగారు.ఎంపీ మహేష్ కుమార్ ఆరోగ్య పరీక్షల విషయంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు విస్మయానికి గురిచేస్తున్నాయని రాంబాబు మండిపడ్డారు. “ఒకే వ్యక్తికి సంబంధించిన యూరిన్ శాంపిల్స్ నివేదికలు.. రాత్రి ఒక రకంగా తెల్లవారేసరికి మరో రకంగా ఎలా వస్తాయి?” అని ఆయన ప్రశ్నించారు. వైద్య నివేదికలను సైతం ప్రభావితం చేస్తూ ఆయనను ఇబ్బందుల పాలు చేయాలని చూడటం హీనమైన చర్య అని, దీనిపై అత్యున్నత స్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ప్రజాదరణ కలిగిన నాయకుడిని ఇలాంటి కుతంత్రాలతో అణగదొక్కలేరని, ఏ పరిస్థితి ఎదురైనా పార్టీ శ్రేణులన్నీ ఏకతాటిపై నిలబడి ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు అండగా ఉంటాయని నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాల్నిడి వెంకటరత్నం, క్లస్టర్ ఇంచార్జ్ బచ్చుల వెంకటేశ్వరరావు, బీసీ సెల్ అధ్యక్షులు ఇస్ట్రీనా వీరబాబు, పుట్టా సాంబశివరావు, సాధనాల బుసిబాబు, సాయిల ప్రసాద్, వంకాయల త్రిమూర్తులు, సంక్రాంతి తీష్, పూసం అంజిబాబు, తాటి రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన బాబ్జి









**తాడేపల్లిగూడెం, మార్చి23 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

తాడేపల్లిగూడెం మండలంలోని నీలాద్రిపురం గ్రామానికి చెందిన పోలిన సత్యనారాయణ, జాలపర్తి వైకుంఠం, కొమ్ముగూడెం గ్రామానికి చెందిన పులమోలు వీర్రాజు, పెంటపాడు గ్రామానికి చెందిన ముదునూరు సోసైటీ అధ్యక్షులు దాసరి అప్పన్న తండ్రి దాసరి వెంకటేశ్వరరావుఇటీవల కాలం చేశారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) ఆయా కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడంతో పాటు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరిమి రవికుమార్, పద్మనాభుని మురళి, అబ్బిన వెంకట్రావు, సూర్పని వెంకట్రావు, అబ్బిన గోపాలకృష్ణ, కుసులూరి రఘు ప్రసాద్, నీరుకొండ ఈశ్వర్, వైట్ల నరేంద్ర, ముప్పిడి రమేష్, ఆకుతీగపాడు బాబు, కిలపర్తి వెంకట్రావు, అంబటి వాసు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో శెట్టిబలిజ పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి వేడుకలు

### -వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించిన జె సి టి నిషాంతి






**అమలాపురం మార్చి 23: తెలుగు రాష్ట్ర న్యూస్**

శెట్టిబలిజలను ఐక్యం చేసి, వారికి సమాన గౌరవం, సమాజంలో ప్రత్యేక స్థానం జాతికి ఔన్నత్యాన్ని తీసు కురావడానికి కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి జీవి తం ప్రతి ఒక్క శెట్టిబలిజ యువతకు స్ఫూర్తిగా ఆదర్శంగా నిలు స్తుందని జిల్లా జాయిం ట్ కలెక్టర్ టీ నిశాంతి పేర్కొ న్నారు. సోమవారం స్థానిక కలెక్ట రేట్ నందు జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొమ్మేటి వెంకటరెడ్డి 173 వ జయంతి వేడుకలను అధికారికంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు అలంకరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూదొమ్మేటి వెంకటరెడ్డి శెట్టి బలిజల ఆత్మగౌరవానికి ప్రభుత్వ గౌరవం అందించే దిశగా, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిం చాలనే ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ నిర్ణయం అత్యంత ప్రశంస నీయమన్నారు శెట్టిబలిజ సమాజం అందరూ శెట్టిబలిజ జాతిపిత, విద్యాధాత చైతన్య దీప్తి దొమ్మేటి వెంకటరెడ్డి జ యంతి సందర్భంగా వారి పేరుతో శెట్టి బలిజి సంఘ ప్రతిని ధులు గౌరవ పూర్వక వందనాలు తెలిపారు.శెట్టిబలిజ సమాజం చరిత్ర లో అత్యంత ప్రతిష్ఠాత్మక స్థానం పొందిన ఈ మహా పురుషుడు విద్యాదానం, సామాజిక ఐక్యత, సామా జిక గౌరవం కోసం నిరంతరం పోరాడిన విద్యావంతుడుగా పేరుగాం చారన్నారు.శెట్టిబలిజలను ఐక్యం చేసి, వారికి సమాన గౌరవం, సమాజంలో ప్రత్యేక స్థానం తీసుకురావడానికి కృషి చేసిన దొమ్మేటి వెంకటరెడ్డి జీవితం ప్రతి ఒక్క శెట్టిబలి జ యువతకు స్ఫూర్తి దా యక మన్నారు.శెట్టిబలిజల ఆత్మ గౌరవానికి ప్రభుత్వ గౌరవం అందించే దిశగా, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం ఆయనకు దక్కిన గౌరవంగా భావించా లన్నారు.ఈ సందర్భంలో శెట్టిబలిజ సమాజం అందరూ ఐక్యంగా, సమాజిక సమగ్రత, నైతిక మూల్యాలను సంర క్షించే విధంగా నడుచుకుంటూ, విద్య, సేవ, సమాజ సేవల ద్వారా దొమ్మేటి వెంకటరెడ్డి చిరస్మ రణీయులుగా నిలిచారన్నారు ఆయన జయంతి దినం సమాజానికి సంస్కారం, సమానత్వం, సామాజిక సమైక్యత వంటి విలువలను మరోసారి గుర్తు చేసే పవిత్ర సందర్భంగా మనం భావిస్తూ, వారి జీవిత సందేశాన్ని అను సరిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు దొమ్మేటి వెంక టరెడ్డి కోనసీమ ప్రాంతానికి చెందిన గొప్ప సామాజిక సంస్కర్త మరియు శెట్టిబలిజ సామాజికవర్గ ఆత్మగౌరవ ప్రదాత అన్నారు 19వ శతా బ్దంలోనే అట్టడుగు వర్గాల విద్యా భివృద్ధి, ఐక్యత కోసం శెట్టి బలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, గాంధీజీ కంటే ముందే వయోజన విద్య, హక్కుల కోసం కృషి చేసిన మహనీ యుడన్నారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ వెంకట రెడ్డి సేవలను గుర్తిస్తూ ఏపీ ప్రభుత్వం ఆయన జయం తిని మార్చి 23న రాష్ట్ర పండు గగా ప్రకటించింద న్నారు 1853 మార్చి 23 న కోనసీమలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించా రన్నారు అమలా పురంలోని బ్రిటిష్ వారి ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిం చారన్నారు.శెట్టిబలిజ సమా జంలో విద్య, ఆత్మగౌరవం, ఐక్యత ను పెంపొందించడానికి శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించారన్నారు శెట్టిబలిజ జాతిపితగా, సామాజిక సం స్కర్తగా ఆయనను శెట్టిబలిజి నాయకులు ఆయన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు ఆయన చొరవతో వెనుకబడిన వర్గాలలో విద్య, సామాజిక చైతన్యం పెరిగిందని ప్రశం సించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ ఉదయ భాస్కర్ జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ అధికారిని పి జ్యోతిలక్ష్మి దేవి శెట్టి బలిజ సంఘ ప్రతినిధులు బీసీ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కోన వెంకట శ్రీనివాసరావు




**ముమ్మిడివరం .మార్చి 23 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ గారిని అల్లవరం మండలం గోడి గ్రామంలో ఆయన స్వగృహంలో వైయస్సార్సీపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి కోన వెంకట శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది . ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధికి చేయవలసిన విషయాల గురించి చర్చించి.. కార్యకర్తల మనోధైర్యాన్ని పెంపొందించ డానికి తీసుకోవలసిన చర్యల గురించి సూచనలు సలహాలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోన శ్రీనివాసుని ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ గారు శాలువా తో సత్కరించి అభినందనలు తెలియజేశారు ..ఈ కార్యక్రమంలో వైసిపి ముమ్మిడివరం పట్టణ అధ్యక్షులు బొంతు సత్య శ్రీనివాస్.. ఉపాధ్యక్షులు మట్ట సత్తిబాబు.. ముమ్మిడివరం మండల యూత్ ప్రెసిడెంట్ ..విత్తనాల మహేష్ .. నాట్రా వీర్రాజు.. మట్టపర్తి బుజ్జి,,, వైసీపీ టౌన్ సెక్రటరీ.. మొదలగువారు పాల్గొన్నారు ..

## దొమ్మేటి వెంకటరెడ్డి 173 వ జయంతి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు





**అమలాపురం, మార్చ్ 23 తెలుగు రాష్ట్ర న్యూస్**

దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగగా చేయాలని జీవో ఇచ్చినటువంటి సందర్భంలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ అమలాపురం హైస్కూల్ సెంటర్కు విచ్చేసి స్వర్గీయ వెంకట రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పిసిసి ఉపాధ్యక్షులు ముషిణి రామకృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీసీ నాయకులు కుడిపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకట రెడ్డి జయంతి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ చేయాలని నిర్ణయించుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయన గొప్ప సంఘసంస్కర్త ఆనాడు బ్రిటిష్ వారితో సమకోసం పోరాడిన వ్యక్తి, ఒక మహోన్నత త్యాగశీలి ఆయన కులానికే కాకుండా అన్ని కులాల వారికి ఆదర్శంగా నిలిచారు. వందలాది ఎకరాలను విద్యాసంస్థలకి దానం చేసినటువంటి వ్యక్తి, బర్మా దేశంలో కేసరి అనే బిరుదు ఇచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఐదు ఎకరాల భూమి కేటాయించి స్మృతి వనాన్ని ప్రభుత్వం చేస్తే బాగుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ నెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా మాజీ జాయింట్ సెక్రటరీ సుగ్గు ప్రసాద్, మహిళా నాయకురాలు మహబూబ్ షకీలా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి శర్మ, రాయుడు వెంకటరమణ, దొమ్మేటి వెంకటేశ్వరరావు, గంగేటి రమణ, పెట్ట రాంబాబు, చొల్లంగి దశరథ, మొల్లేటి వెంకటేశ్వరరావు తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజల సామాజిక సమానత్వానికి దొమ్మేటి వెంకటరెడ్డి చేసిన కృషి వెలకట్టలేనిది

### -ఎమ్మెల్యే దేవ వరప్రసాద్



**రాజోలు, మార్చి 23 ( తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):**

శెట్టిబలిజల ఆత్మగౌరవ ప్రతీక, సామాజిక విప్లవకారుడు మరియు శెట్టిబలిజ సంక్షేమ సంఘ వ్యవస్థాపకులు కీర్తిశేషులు దొమ్మేటి వెంకట రెడ్డి గారి 173వ జయంతి సందర్భంగా తాటిపాక సెంటర్ లో వెంకట రెడ్డి విగ్రహానికి శాసనసభ్యులు దేవ వరప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గోదావరి తీరంలో సామాజిక విప్లవానికి నాంది పలికి, అణగారిన వర్గాల గొంతుకగా మారిన అసాధారణ నాయకుడు దొమ్మేటి వెంకట రెడ్డి 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి నేటికీ అజరామరం. తాజాగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తీసుకున్న నిర్ణయం శెట్టి బలిజ సామాజిక వర్గ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయం అన్నారు. కోనసీమ ప్రాంతంలో శెట్టిబలిజల విద్యాభివృద్ధికి, సామాజిక సమానత్వానికి, ఆత్మగౌరవానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిది అన్నారు.శెట్టిబలిజల అభ్యున్నతి కోసం తమ జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ, సామాజిక ఐక్యతను పెంపొందించుకోవడమే వారికి మనమిచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమం లోఈ కార్యక్రమం లో టీడీపీ పార్టీ ఇంచార్జ్ గొల్లపల్లి అమూల్య, గోదావరి సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, తాటిపాక మార్కెట్ యార్డ్ చైర్మన్ కేత వెంకటలక్ష్మి,బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గుబ్బల ఫణి కుమార్, రాజోలు తాలూకా శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు కాంద్రేకుల సత్యనారాయణ మూర్తి,కాంద్రేగుల రాము, బొక్క వీర వెంకటేశ్వర రావు గుబ్బల బాబ్జి,గుబ్బల శ్రీనివాస్, రోడ్లు కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు రాజు,మార్కెట్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, రాజోలు మండల ఎంపీపీ కడలి శ్రీ దుర్గా మోహన్, రాజోలు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అనుచూరి సునీత పురుషోత్తం,పొదలాడ సర్పంచ్ కడలి సత్యనారాయణ (సత్తిపండు), విశ్వేశ్వరాయిపురం సర్పంచ్ చెల్లుబోయిన హేలిన,తాటిపాక సర్పంచ్ రత్నామాల,అడబాల రమాదేవి,చెల్లింగి అబ్బులు,చింతపల్లి లక్ష్మి,కాంద్రేగుల భవాని లావణ్య రాము,మట్టపర్తి లక్ష్మి, కడలి సునీత, చెల్లింగి జాంబావతి, కొత్తపల్లి విజయ,చాగంటి స్వామి, బోణం బాబు, విత్తనాల జానకిరామయ్య, కాంద్రేగుల కుసులుడు, గుబ్బల రాంబాబు, కుడిపూడి హెకబారేశ్వ రావు, నైనాల సత్యనారాయణ మూర్తి, చెల్లుబోయిన పెద్దిరాజు, చెల్లుబోయిన హరి కృష్ణ, కోళ్ల కృష్ణ, కోళ్ల నాగరాజు, గుబ్బల ఉదయ్ కృష్ణ, గుబ్బల కృష్ణ, కడలి పెద్ద, పెచిట్టి గణేశ్వర రావు, అప్పారి మురళి కృష్ణ, పప్పు శ్రీనివాస్, చెల్లింగి నర్సింహా రావు, జగడం సత్యనారాయణ,కడలి నారాయణ మూర్తి,కంచి విశ్వనాథం, గుబ్బల శ్రీనివాస్ పిల్లి శ్రీరామ్ మూర్తి ,కడలి సత్యనారాయణ, ఆకనబాబ్జి నాయుడు,గుబ్బల రవి కిరణ్,గాలీదేవర వెంకన్నబాబు,దొమ్మటి ఉమా మహేశ్వర రావు, కడలి కృష్ణ మోహన్,మామిడిశెట్టి నాగరాజు, యాంద్ర మునేశ్వర రావు, ఉల్లంపర్తి దర్శి, పితాని సూరిబాబు, చెల్లుబోయిన రాంబాబు,కడలి వెంకటరత్నం, కౌరు శ్రీనివాస్, మోకా ఏడుకొండలు, దాకే ఏడుకొండలు, కడలి రమణ, కట్టా సూరిబాబు, కుడిపూడి రాంబాబు,చెల్లింగి జానకిరామయ్య, కాంద్రేగుల మాణిబాబు,కడలి కుమార్,ఎలుమార్తి రాము,అడబాల విజయ్, అడబాల చంటి,బొక్క పృథ్వీ, కడలి కిషోర్, శెట్టిబలిజ నాయకులు, కూటమి నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాధితునికి ఆర్ధిక సాయం అందించిన వైసిపి నేత రమణారావు



**అమలాపురం, మార్చ్ 23 తెలుగు రాష్ట్రం న్యూస్**


ఉప్పలగుప్తం పంచాయతీ బడుగువారి పేట కు చెందిన పండు సూర్య ప్రకాష్ ఇటీవల జరిగిన ప్రమాదంలో వెన్నెముకకు దెబ్బ తగిలి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు.విషయం తెలుసుకున్న అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు సూర్య ప్రకాష్ కు ఆర్థిక సాయం అందించారు. సోమవారం ఫౌండేషన్ సభ్యులచే సూర్య ప్రకాష్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సాయం అందించిన రమణారావు కు సూర్య ప్రకాష్ అతని తండ్రి నాగరాజు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండు చిరంజీవి,కుంచే మోహన్,కుంచే రాజేష్,గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు నేరేడుమెల్లి శ్రీను,పరమట రాజేష్,విప్పర్తి రమేష్,పోలినాటి భీమేష్ పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
మార్చి 24
మంగళవారం 2026


# రాజస్థాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌గా రియాన్ పరాగ్..

## అశ్విన్ షాకింగ్ కామెంట్స్

**ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్‌గా రియాన్ పరాగ్ ఎంపికయ్యారు. దీనిపై అశ్విన్ స్పందిస్తూ, తాను రవీంద్ర జడేజా కెప్టెన్ అవుతారని భావించినట్లు సంచలన వ్యాఖ్యలు చేశారు. జడేజా లాంటి సీనియర్ ఆటగాడు కెప్టెన్సీ చేస్తే జట్టులో స్థిరత్వం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.**






ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే రాజస్థాన్ రాయల్స్ శిబిరంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. జట్టును సుదీర్ఘకాలం నడిపించిన సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు వెళ్లడంతో, అనూహ్యంగా యువ సంచలనం రియాన్ పరాగ్‌కు కెప్టెన్సీ పగ్గాలు అప్పగించింది ఫ్రాంచైజీ. ఈ సంచలన నిర్ణయంపై టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పరాగ్‌కు పగ్గాలు ఇవ్వడం వెనుక ఉన్న వ్యూహాన్ని విశ్లేషిస్తూనే, తన మనసులో ఉన్న మరో పేరును బయటపెట్టారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ ఎంపికపై అశ్విన్ స్పందిస్తూ.. తన మనసులో రవీంద్ర జడేజా పేరు మెదిలిందని కుండబద్దలు కొట్టారు. అంతర్జాతీయ స్థాయిలో, ఐపీఎల్‌లో అపారమైన అనుభవం ఉన్న జడేజా జట్టును నడిపిస్తారని, రియాన్ పరాగ్‌ను వైస్ కెప్టెన్‌గా నియమిస్తారని తాను ఊహించినట్లు అశ్విన్ తెలిపారు. జడేజా లాంటి సీనియర్ ఆటగాడు కెప్టెన్సీ చేస్తే జట్టులో స్థిరత్వం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### పరాగ్‌పై నమ్మకానికి కారణం ఇదే

అయితే, ఫ్రాంచైజీ రియాన్ పరాగ్ వైపు మొగ్గు చూపడం వెనుక బలమైన కారణం ఉందని అశ్విన్ విశ్లేషించారు. అస్సాం జట్టుకు దేశీవాళీ క్రికెట్‌లో పరాగ్ కెప్టెన్సీ చేసిన అనుభవం ఉంది. అంతేకాకుండా, గత దశాబ్ద కాలంగా ఐపీఎల్‌లో కొనసాగుతున్న పరాగ్‌కు జట్టు వాతావరణంపై పూర్తి పట్టు ఉంది. రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ ఏ నిర్ణయమైనా చాలా పక్కాగా, ముందస్తు ప్రణాళికతోనే తీసుకుంటుందని, పరాగ్‌తో సుదీర్ఘ చర్చల తర్వాతే ఈ బాధ్యతలు అప్పగించి ఉండొచ్చని అశ్విన్ పేర్కొన్నారు.

### యంగ్ కెప్టెన్ ముందున్న సవాళ్లు

కెప్టెన్‌గా ఎంపికవ్వడం సులభమే కానీ, ఐపీఎల్ లాంటి సుదీర్ఘ టోర్నమెంట్‌లో జట్టును నడిపించడం కత్తిమీద సామేనని అశ్విన్ హెచ్చరించారు. వరుస విజయాలు వచ్చినప్పుడు బాగుంటుంది కానీ, ఓటములు ఎదురైనప్పుడు డ్రెస్సింగ్ రూమ్ వాతావరణాన్ని చక్కదిద్దడం, కోచింగ్ స్టాఫ్‌తో సమన్వయం చేసుకోవడం పరాగ్‌కు పెద్ద పరీక్ష అని చెప్పారు. ముఖ్యంగా తన బ్యాటింగ్ ఫామ్‌ను కాపాడుకుంటూనే, జట్టు వ్యూహాలను అమలు చేయాల్సి ఉంటుందని సూచించారు.

### సపోర్ట్ స్టాఫ్, సీనియర్ల అండ

కుమార్ సంగక్కర నేతృత్వంలోని సపోర్ట్ స్టాఫ్ పరాగ్‌కు పెద్ద బలంగా నిలుస్తారని అశ్విన్ ఆశాభావం వ్యక్తం చేశారు. జట్టులో రవీంద్ర జడేజా లాంటి దిగ్గజ ఆటగాడు ఉండటం పరాగ్‌కు కొండంత అండ అని, క్లిష్ట సమయాల్లో జడేజా సలహాలు తీసుకోవడం వల్ల కెప్టెన్సీ భారం తగ్గుతుందని అశ్విన్ చెప్పారు. యువతరం వైపు చూస్తున్న ఫ్రాంచైజీ నమ్మకాన్ని పరాగ్ ఎలా నిలబెట్టుకుంటాడో చూడాలని క్రికెట్ ప్రపంచం ఆసక్తిగా ఎదురుచూస్తోంది.

# టాప్ 4 కాదుగా, 6లోనూ చేరదు..

**ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందు భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన వ్యాఖ్యలు కీలక చర్చకు దారి తీశాయి. ఈసారి ఆ జట్టు టాప్ 4లో కాదుగా టాప్ 6లో కూడా ఉండదంటూ బాంబ్ పేల్చాడు. దీంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.**



ఐపీఎల్ 2026 ప్రారంభానికి కేవలం కొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. అన్ని జట్లు తమ స్క్వాడ్ ను సిద్ధం చేసుకుని ట్రోఫీ కోసం పోటీపడేందుకు రెడీ అవుతున్నాయి. గత సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టైటిల్ గెలవగా ఈసారి కూడా గట్టి పోటీ ఉండనుంది. ఈ సమయంలో అశ్విన్ చేసిన వ్యాఖ్యలు ప్రత్యేక ఆకర్షణగా మారాయి.

### లక్నో జట్టుపై నెగటివ్ జోస్యం..

రవిచంద్రన్ అశ్విన్ ప్రకారం లక్నో సూపర్ జెయింట్స్ ఈసారి ప్లే ఆఫ్స్ కు కూడా అర్హత సాధించదని చెప్పారు. టాప్ 4లో కాకుండా టాప్ 6లో కూడా ఉండే అవకాశాలు లేవని స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అభిమానులను షాక్ కు గురి చేశాయి. సోషల్ మీడియాలో ఈ వీడియో వేగంగా షేర్ అవుతోంది.

### రిషభ్ పంత్ పై కొత్త వ్యూహం..

లక్నో జట్టు ఈ సీజన్ కోసం తమ వ్యూహాల్లో మార్పులు చేసింది. కెప్టెన్ రిషభ్ పంత్ ను మూడో స్థానంలో బ్యాటింగ్ చేయించాలని నిర్ణయించింది. ఇటీవల పంత్ ఫామ్ లో లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అతని కెరీర్ కు కూడా ఈ సీజన్ కీలకంగా మారింది.

### ప్లేయింగ్ ఎలెవన్ లో పోటీ తీవ్రం..

అశ్విన్ మరో ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించాడు. లక్నో జట్టులో ఇప్పటికే అనుభవజ్ఞులైన బౌలర్లు ఉన్నారని చెప్పాడు. మయాంక్ యాదవ్ మొహ్సిన్ ఖాన్ ఆవేశ్ ఖాన్ మహ్మద్ షమీ వంటి ఆటగాళ్లు ఉండటంతో కొత్తవారికి అవకాశం దక్కడం కష్టమని అన్నాడు. గాయాలు వస్తే మాత్రమే మార్పులు జరిగే అవకాశం ఉందని వివరించాడు.

### టాప్ జట్లపై ముందస్తు అంచనా..

అశ్విన్ ప్రకారం ఈ సీజన్ లో టాప్ 3 జట్లు ముందే నిర్ణయమై ఉన్నట్లు కనిపిస్తుందని చెప్పాడు. నాలుగో స్థానానికి మాత్రం గట్టి పోటీ ఉండనుందని అభిప్రాయపడ్డాడు. కానీ లక్నో జట్టు మాత్రం టాప్ 6లో కూడా స్థానం సంపాదించలేదని ధైర్యంగా చెప్పాడు.

# ఆర్సీబీ ఛీ కొట్టింది.. కట్‌చేస్తే.. 11 ఫోర్లు, 21 సిక్సర్లు.. 69 బంతుల్లో ఇచ్చిపడేశాడుగా..!





**ఐపీఎల్ మినీ వేలంలో ఏ జట్టు కూడా వద్దనుకున్న యువ బ్యాట్స్‌మెన్ స్వస్తిక్ చికారా, అయోధ్య ప్రీమియర్ లీగ్‌లో రాణించాడు. గోమతి థండర్ తరపున ఆడిన చికారా, హిండన్ టైటాన్స్‌పై 69 బంతుల్లో 195 పరుగులు (21 సిక్సర్లు) చేసి రికార్డు సృష్టించాడు. తనను తిరస్కరించిన ఫ్రాంచైజీలకు, ముఖ్యంగా ఆర్‌సీబీకి అతను దిమ్మతిరిగే సమాధానం ఇచ్చాడు. ఈ విధ్వంసకర ఇన్నింగ్స్ క్రికెట్ ప్రపంచంలో కలకలం రేపింది.**

కొన్ని నెలల క్రితం జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో ఏ జట్టు కూడా ఆసక్తి చూపని ఓ యువ బ్యాట్స్‌మన్.. ఇప్పుడు దేశీయ లీగ్‌లో మెరుపు ఇన్నింగ్స్ తో చెలరేగాడు. తనను తిరస్కరించిన అన్ని ఫ్రాంచైజీలకు తగిన సమాధానం ఇచ్చాడు. జట్టులోకి తీసుకున్న తర్వాత కూడా అతనికి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం ఇవ్వని ఆర్‌సీబీకి ఇది ప్రత్యేకంగా పెద్ద అవమానంగా మారింది. అసలు మనం ఇంతసేపు మాట్లాడుకుంటున్న ఈ ఆటగాడు ఎవరో తెలుసా.. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన స్వస్తిక్ చికారా.

ఏ ఐపీఎల్ జట్టు కూడా కోరుకోని స్వస్తిక్ చికారా, ప్రస్తుతం అయోధ్య ప్రీమియర్ లీగ్‌లో ఆడుతున్నాడు. గోమతి థండర్ తరపున ఆడే స్వస్తిక్ చికారా, మార్చి 22న జరిగిన మ్యాచ్‌లో ఒక మెరుపు శతకం సాధించాడు. హిండన్ టైటాన్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో గోమతి థండర్ మొదట బ్యాటింగ్ చేసింది. దీని ప్రకారం, జట్టు తరపున బ్యాటింగ్ ప్రారంభించిన స్వస్తిక్ చికారా, ప్రియాంశు పాండే చివరి వరకు నాటౌట్‌గా నిలిచి, జట్టు రికార్డు స్థాయిలో 307 పరుగులు చేయడానికి సహాయపడ్డారు. వీరిద్దరూ శతక ఇన్నింగ్స్‌లు కూడా ఆడారు.

### స్వస్తిక్ 21 సిక్సర్లతో 195 పరుగులు..

మొదట బ్యాటింగ్ చేసిన గోమతి థండర్ జట్టు 20 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 307 పరుగులు చేసింది. ఈ జట్టు తరపున, ప్రియాంశు పాండే 54 బంతుల్లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలవగా, స్వస్తిక్ చికారా 69 బంతుల్లో 195 పరుగుల విధ్వంసకరమైన ఇన్నింగ్స్ ఆడాడు. స్వస్తిక్ చికారా ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 21 సిక్సర్లు ఉన్నాయి. గమనించదగ్గ మరో విషయం ఏమిటంటే, ఇప్పటివరకు టీ20 క్రికెట్‌లో ఏ బ్యాట్స్‌మెన్ కూడా 195 పరుగులు చేయలేదు. కానీ ఇప్పుడు ఆ రికార్డు స్వస్తిక్ పేరిట నమోదైంది.

308 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో, హిండన్ టైటాన్స్ కేవలం 180 పరుగులు మాత్రమే చేయగలిగి, 89 పరుగుల తేడాతో మ్యాచ్‌లో ఓడిపోయింది. ఒక్క మాటలో చెప్పాలంటే, స్వస్తిక్ చికారా చేసిన 195 పరుగులను కూడా హిండన్ టైటాన్స్ చేరుకోలేకపోయింది.

### జట్టు నుంచి తొలగించిన ఆర్‌సీబీ..

నిజానికి, 2025 మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ స్వస్తిక్ చికారాను కనీస ధరకు జట్టులోకి తీసుకుంది. అయితే, గత సీజన్‌లో అతనికి ఒక్క మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అయినప్పటికీ, విరాట్ కోహ్లీ చుట్టూ తిరగడం వల్ల స్వస్తిక్ ఎప్పుడూ వార్తల్లో ఉండేవాడు. ఐపీఎల్ ముగిసిన తర్వాత, 2026 మినీ వేలానికి ముందే ఆర్‌సీబీ ఫ్రాంచైజీ చికారాను విడుదల చేసింది. అయితే, ఆ వేలంలో కూడా ఏ జట్టు అతడిని కొనుగోలు చేయలేదు.

# విదేశీ క్రికెటర్లు పీఎస్‌ఎల్‌లో పాల్గొనవద్దు: పాక్ మిలిటెంట్ గ్రూప్ హెచ్చరిక

ప్రారంభానికి ముందే పాకిస్థాన్ సూపర్ లీగ్‌కు అవాంతరాలు ఎదురవుతున్నాయి. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల పీఎస్‌ఎల్‌ను ప్రేక్షకులు లేకుండా.. కేవలం రెండు వేదికల్లోనే నిర్వహిస్తామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డ్ (పీసీబీ) ఛైర్మన్ నక్వీ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా పాక్‌కు చెందిన జమాత్- ఉల్- అహ్రార్ అనే మిలిటెంట్ గ్రూప్ విదేశీ ఆటగాళ్లు పీఎస్‌ఎల్‌లో పాల్గొనవద్దంటూ హెచ్చరికలు జారీ చేసింది. పాక్‌కు వస్తే భద్రత ఉండదని పేర్కొంది. తాము క్రికెట్‌కు వ్యతిరేకం కాదంటూనే.. ప్రస్తుత పరిస్థితుల్లో పాకిస్థాన్ క్రీడలకు ఆతిథ్యమిచ్చే స్థితిలో లేదని పేర్కొంది. 'మేం సంబంధిత క్రికెట్ బోర్డులకు తమ క్రికెటర్లను పాకిస్థాన్‌కు పంపొద్దని సలహా ఇస్తున్నాం. వారికేమైనా జరిగితే.. మాది బాధ్యత కాదు. మేం ఇప్పటికే హెచ్చరికను జారీ చేశాం. మేం క్రికెట్‌కు వ్యతిరేకం కాదు.. కానీ ప్రస్తుతం పీఎస్‌ఎల్‌ను అడ్డుకుంటాం' అని మిలిటెంట్ గ్రూప్‌నకు చెందిన ఓ కమాండర్ అక్కడి మీడియాకు తెలిపారు. 'పీఎస్‌ఎల్ మ్యాచ్‌లు జరగకుండా మా శాయశక్తులా ప్రయత్నిస్తాం. ఆటగాళ్లెవరూ మైదానంలోకి రాకుండా చేస్తాం' అని హెచ్చరికలు జారీ చేశాడు. డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, డారిల్ మిచెల్, ఆడమ్ జంపా, మొయిన్ అలీ, డెవన్ కాన్వేలాంటి విదేశీ ఆటగాళ్లు పీఎస్‌ఎల్‌లో భాగం కానున్నారు. అయితే మిలిటెంట్ గ్రూప్ హెచ్చరికల నేపథ్యంలో ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. షెడ్యూల్ ప్రకారం పీఎస్‌ఎల్ మార్చి 26న ప్రారంభం కావాల్సి ఉంది.

# ప్రమాదంలో PSL 2026.. పాకిస్తాన్ రావొద్దంటూ విదేశీ ఆటగాళ్లకు హెచ్చరికలు..?

**పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 ప్రారంభానికి ముందు సంచలన పరిణామాలు చోటుచేసుకున్నాయి. డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్ వంటి విదేశీ ఆటగాళ్లకు హెచ్చరికలు జారీ చేయడంతో టోర్నీ భద్రతపై సందేహాలు పెరిగాయి. ఈ పరిణామాలు పీఎస్‌ఎల్ నిర్వహణపై పెద్ద ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి.**





పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు పరిస్థితులు క్లిష్టంగా మారుతున్నాయి. ఇప్పటికే టోర్నీని రెండు నగరాల్లో మాత్రమే నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భద్రతా చర్యలను కఠినతరం చేసింది. అంతేకాకుండా ప్రేక్షకులు లేకుండా మ్యాచ్ లు నిర్వహించే ఆలోచన కూడా ముందుకు వచ్చింది.

### విదేశీ ఆటగాళ్లకు హెచ్చరికలు..

పాకిస్థాన్ లోని ఒక ఆయుధ గుంపు విదేశీ ఆటగాళ్లకు హెచ్చరికలు జారీ చేసింది. డేవిడ్ వార్నర్ స్టీవ్ స్మిత్ డారిల్ మిచెల్ వంటి ప్రముఖ క్రికెటర్లు పీఎస్‌ఎల్ లో పాల్గొనవద్దని సూచించింది. వారు పాకిస్థాన్ కు వస్తే భద్రతకు హామీ ఇవ్వలేమని స్పష్టం చేసింది.

### టోర్నీకి అంతరాయం కలిగిస్తామంటూ బెదిరింపులు..

ఆ గుంపు ప్రకారం తమకు క్రికెట్ పై వ్యతిరేకత లేదని కానీ ప్రస్తుత భద్రతా పరిస్థితుల్లో అంతర్జాతీయ ఆటగాళ్లతో కీలక టోర్నీ నిర్వహించడం సరైంది కాదని పేర్కొంది. హెచ్చరికలను పట్టించుకోకుండా ఆటగాళ్లు వస్తే మ్యాచ్ లను ఆపేందుకు ప్రయత్నిస్తామని కూడా ప్రకటించింది.

### పీసీబీ చర్యలు..

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఇప్పటికే భద్రతా చర్యలను పెంచింది. ప్రభుత్వ సూచనల మేరకు టోర్నీ నిర్వహణలో మార్పులు చేసింది. పశ్చిమ ఆసియా పరిస్థితులు, ఇంధన ధరల పెరుగుదల కారణంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించింది. అయితే తాజా బెదిరింపులు పరిస్థితిని మరింత సంక్లిష్టంగా మార్చాయి.

### స్టార్ ఆటగాళ్లపై ప్రభావం..

ఈ సీజన్ లో డేవిడ్ వార్నర్, స్టీవ్ స్మిత్, ఆడమ్ జాంపా, మోయిన్ అలీ, డెవన్ కాన్వే వంటి స్టార్ ఆటగాళ్లు పాల్గొనాల్సి ఉంది. కానీ భద్రతా కారణాల వల్ల వారు టోర్నీ నుంచి తప్పుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇది పీఎస్-ఎల్ ప్రతిష్టపై కూడా ప్రభావం చూపవచ్చు.

### టోర్నీ భవిష్యత్తుపై సందేహాలు..

మార్చి 26 నుంచి ప్రారంభం కావాల్సిన పీఎస్‌ఎల్ 2026పై ఇప్పుడు అందరి దృష్టి పడింది. విదేశీ ఆటగాళ్లు పాల్గొంటారా లేదా అన్నది కీలకంగా మారింది. ఈ పరిస్థితుల్లో టోర్నీ సజావుగా సాగుతుందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

# మేలో 'గాయపడ్డ సింహం'!




'తరుణ్ భాస్కర్ ప్రధాన పాత్రలో కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'గాయపడ్డ సింహం' సినిమా తెరకెక్కుతోంది. సోమవారం ఈ సినిమా విడుదల తేదీని వెల్లడించారు. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్రబృందం పేర్కొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి దిల్‌రాజు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ 'ఈ సినిమా కాన్సెప్ట్ చాలా బాగుంది. అందుకే ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని ఇందులో భాగమయ్యా. మే 1న ఈ సినిమా విడుదల చేయాలని నిర్ణయించా. కాకపోతే కండిషన్స్ అప్లై.. ఏపిల్ 30న 'పెద్ది' విడుదల ఉంది. అది రిలీజ్ అయితే ఈ సినిమా విడుదల తేదీ మార్చుకోవడానికి కూడా సిద్ధంగా ఉన్నా. అపుడు ఒక వారం వాయిదా వేసుకునే అవకాశాలు ఉన్నాయి' అని దిల్‌రాజు చెప్పారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం వల్ల ఓ యువకుడి జీవితం ఎలా మారింది? ఎలాటి ఇబ్బందులు పడాల్సివచ్చింది? అన్న కథాంశంతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగ జీవితాలను ప్రతిబింబించేలా ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తోంది. ఇందులో తరుణ్ భాస్కర్‌కు జోడీగా ఫరియా అబ్దుల్లా నటిస్తున్నారు.




# ఏప్రిల్ 30నే 'పెద్ది' విడుదల

రామ్‌చరణ్ కథానాయకుడిగా నటించిన సినిమా 'పెద్ది' ఏప్రిల్ 30వ తేదీనే విడుదల కానుంది. బుచ్చిబాబు సనా దర్శకత్వంలో తెరకెక్కిన సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదట్లో ప్రకటించిన విధంగానైతే ఈనెల 27న విడుదల కావాల్సిన సినిమా ఏప్రిల్ 30కి వాయిదా పడింది. తాజాగా మళ్లీ వాయిదా పడుతుందనే ఊహాగానాలు సోషల్‌మీడియాలో వస్తుండటంతో చిత్ర యూనిట్ స్పందించింది. టీజర్ ఈనెల 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలవుతోందని క్లారిటీ ఇచ్చింది. సినిమా విడుదలపై ఎలాంటి అపోహలు నమ్మొద్దని కోరింది. 27న విడుదల చేసే టీజర్‌తో రిలీజ్ డేట్ ఏప్రిల్ 30న అని కన్ఫర్మేషన్ ఇస్తామని పేర్కొంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు బాగా ట్రెండింగ్‌లో ఉన్నాయి.

# ఏప్రిల్ 3 న 'రాకాస' విడుదల

## విశాఖలో చిత్ర యూనిట్ సందడి



మెగా డాటర్ నిహారిక కొణిదెల నిర్మాతగా, యువ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన సరికొత్త చిత్రం 'రాకాస'. ఫాంటసీ కామెడీ థ్రిల్లర్ జోనర్‌లో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 3వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా విశాఖపట్నంలో చిత్ర యూనిట్ మీడియా సమావేశాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా నిర్మాత నిహారిక కొణిదెల మాట్లాడుతూ, 'కమిటీ కుర్రాళ్లు' వంటి భారీ విజయం తర్వాత తమ పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న మరో వైవిధ్యమైన చిత్రం 'రాకాస' అని తెలిపారు. "విశాఖపట్నం బీచ్ అంటే నాకు ఎంతో ఇష్టం, అందుకే ఇక్కడికి షిఫ్ట్ అయిపోవాలని ఎప్పుడూ అనుకుంటాను" అని ఆమె చమత్కరించారు. ఈ చిత్రంలో కామెడీ చాలా నిజాయితీగా ఉంటుందని, బ్రహ్మాజీ, తనికెళ్ళ భరణి వంటి సీనియర్ నటుల రాకతో సినిమా స్థాయి పెరిగిందని పేర్కొన్నారు. హీరో సంగీత్ శోభన్ మాట్లాడుతూ, ఇది ఒక ఫాంటసీ కామెడీ చిత్రమని, ఇందులో హారర్ థ్రిల్లర్ ఎలిమెంట్స్ కూడా ఉంటాయని తెలిపారు. దర్శకుడు విఠలాచార్య తీసిన పాత చిత్రాల మాదిరిగా, ఒక 'చందమామ కథ' విన్నట్టుగా ఈ సినిమా ఉంటుందని, ఫైనల్‌గా ఇదొక క్యూట్ లవ్ స్టోరీ అని వివరించారు. నంతరం హీరోయిన్ నయన్ సారిక మాట్లాడుతూ, సినిమా ప్రమోషన్స్ విశాఖ నుంచే ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సినిమాను పిల్లలు, పెద్దలు అందరూ కలిసి ఎంజాయ్ చేయవచ్చని తెలిపారు. నటుడు గెటప్ శ్రీను మాట్లాడుతూ, ఫాంటసీ కామెడీ బాగా పండిందని, హీరో సంగీత్ తన నటనతో అదరగొట్టారని కొనియాడారు. దర్శకురాలు మానస శర్మ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారని చిత్ర బృందం ప్రశంసించింది. జీ స్టూడియోస్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రం సమ్మర్ కానుకగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఈ కార్యక్రమంలో చిత్ర నటుడు గెటప్ శ్రీను పాల్గొన్నారు.

# 40వ పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోదీని కలిసిన కంగనా రనౌత్



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నియోజకవర్గ బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ ఈరోజు తన 40వ పుట్టినరోజును అత్యంత ప్రత్యేకంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. కంగనా కుటుంబంతో ప్రధాని సరదాగా గడిపిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తన పుట్టినరోజు సందర్భంగా ప్రధానిని కలిసిన కంగనా, ఆయనకు హిమాచల్ సంస్కృతిని ప్రతిబింబించేలా ఒక అందమైన శాలువాను కప్పారు. ఆమె సోదరుడు అక్షత్ రనౌత్ 'దశావతారాన్ని' అద్భుతంగా చిత్రీకరించిన ఇత్తడి వాల్ ఫ్రేమ్‌ను ప్రధానికి బహుమతిగా అందజేశారు. ముఖ్యంగా కంగనా మేనల్లుడితో ప్రధాని ఆడుకుంటున్న దృశ్యాలు నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. "గౌరవనీయ ప్రధానమంత్రి గారి అపాయింట్ మెంట్ దొరకడం, ఆయన మార్గదర్శకత్వం లభించడం నా అదృష్టం. ఇది నా జీవితంలో మర్చిపోలేని పుట్టినరోజు" అంటూ కంగనా తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకొచ్చారు. రాజకీయాల్లో బిజీగా ఉన్నప్పటికీ కంగన మళ్లీ వెండితెరపై తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. మనోజ్ తాపారియా దర్శకత్వంలో రాబోతున్న ఓ క్రేజీ ప్రాజెక్టులో కంగనా ఒక పవర్‌ఫుల్ 'నర్సు' పాత్రలో కనిపించబోతున్నారు. 2008 ముంబై ఉగ్రదాడుల సమయంలో ప్రాణాలకు తెగించి పోరాడిన మెడికల్ స్టాఫ్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇప్పటికే దీని షఉటింగ్ పూర్తయినట్లు సమాచారం. ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో ఆర్.మాధవన్‌తో కలిసి నటించబోయే 'తను వెడ్స్ మను 3' ఫ్రాంచైజీపై భారీ అంచనాలు ఉన్నాయి. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# 'సంబరాల ఏటిగట్టు' శ్రీకాంత్




సాయి దుర్గా తేజ ప్రస్తుతం 'సంబరాల ఏటిగట్టు' చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఐశ్వర్య లక్ష్మి కనిపించనున్నారు. ఈ సినిమాకు రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తు న్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో జగపతిబాబు, సాయికుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ళ తదితరులు కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. శ్రీకాంత్ పుట్టినరోజు సందర్భంగా సోమవారం చిత్రబృందం ఆయనకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టరును విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధిం చిన క్లైమాక్స్ సన్నివేశాల చిత్రీకరణ జరుగుతున్నట్లు సమాచారం.

# తేజా రాయపాటికి ఇండియా రైజింగ్ స్టార్ అవార్డు



23 (ఇరవై మూడు) చిత్రంలో తన అద్భుత ప్రతిభను కనబరిచి, ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం నుంచి గద్దర్ అవార్డు, తెలుగు సినిమా వేదిక సంస్థ నుంచి ఉగాది సినీ నంది పురస్కారం అందుకున్న యువ నటుడు తేజా రాయపాటి ఖాతాలో మరో ప్రతిష్టాత్మక అవార్డు చేరింది. ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ ఇండియా) ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన ఫిల్మ్ టైకూన్ అవార్డ్స్ కార్యక్రమంలో భాగంగా, తేజా రాయపాటిని రైజింగ్ స్టార్ అవార్డుతో సత్కరించారు. ఈ అవార్డును సంస్థ అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి విజరువర్మ పాకలపాటి సమక్షంలో, ప్రముఖులు పాతూరి నాగభూషణం, గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. జాతీయస్థాయి సినీ సంస్థ నుంచి అందుకున్న ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని, సందేశాత్మక చిత్రంతో అరంగేట్రం చేసిన తాను, భవిష్యత్తులో కమర్షియల్ చిత్రాలకు కూడా ప్రాధాన్యత ఇస్తానని తేజా రాయపాటి తెలిపారు.



# 'పల్లిచట్టంబి' టీజర్ విడుదల

మలయాళ నటుడు టొవిన్ థామస్ 'పల్లిచట్టంబి' అనే మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఏప్రిల్ 10న దక్షిణాది భాషల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది. కాయదు లోహర్ ఈ చిత్రంలో హీరోయిన్. ప్రమోషన్లలో భాగంగా తాజాగా చిత్రబృందం ఈ సినిమా నుండి టీజర్ విడుదల చేసింది. ఓ ఊరిలో జరిగే అంతర్గత సమస్యల బ్యాక్ డ్రాప్ స్టోరీతో ఈ సినిమా తీసినట్లు టీజర్ బట్టి అర్థమవుతుంది.

# ఆ వీడియోలకు, మాకు ఎలాంటి సంబంధం లేదు: మంగ్లీ

ప్రముఖ గాయని మంగ్లీ పేరు చెప్పి కొందరు వ్యక్తులు మైక్రోఫైనాన్స్ పేరిట అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే వార్తలు కలకలం రేపుతున్నాయి. ఈ వ్యవహారంపై మంగ్లీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఒక సుదీర్ఘ అధికారిక ప్రకటన విడుదల చేసింది. తన ప్రొఫెషనల్ ఈవెంట్స్ మినహా తనకు ఎలాంటి ఇతర వ్యాపారాలు లేవని, ముఖ్యంగా మైక్రోఫైనాన్స్ రంగంతో తనకు కానీ, తన కుటుంబానికి కానీ ఎటువంటి సంబంధం లేదని ఆమె స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న కరెన్సీ కట్టలకు సంబంధించిన వీడియోలకు, తన ఇంటికి ఎటువంటి సంబంధం లేదని మంగ్లీ క్లారిటీ ఇచ్చింది. కావాలనే తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కొందరు ఇలాంటి దుష్ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ శాఖను ఆమె కోరారు. తన పేరు వాడుకుంటూ ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే నమ్మవద్దని మంగ్లీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తులతో తనకు ఎలాంటి పరిచయాలు లేవని తేల్చిచెప్పింది. తన తమ్ముడిని లేదా తనను కేవలం షోలు, ప్రొఫెషనల్ ఈవెంట్స్ కోసం మాత్రమే చాలా మంది సంప్రదిస్తుంటారని, అది కేవలం ఆ ప్రోగ్రామ్ ఆహ్వానాల వరకే పరిమితమని వివరించింది. అంతకు మించి వారి వ్యక్తిగత వ్యాపారాలతో తమకు సంబంధం లేదని పేర్కొంది.



# వరుస సినిమాలతో తమిళ తంబీలను అలరించేందుకు సిద్ధమైన రోజా



తమిళ చిత్ర పరిశ్రమలో ఇప్పుడు సీనియర్ నటీమణుల రీ-ఎంట్రీ ట్రెండ్ నడుస్తోంది. శోభన వంటి నటీమణుల బాటలోనే, ఇప్పుడు మాజీ మంత్రి రోజా కూడా మళ్లీ మేకప్ వేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో బిజీగా ఉంటూ తమిళ సినిమాలకు దూరమైన రోజా... 12 రోజుల తర్వాత ఇప్పుడు వరుస ప్రాజెక్టులతో తమిళ తంబీలను అలరించేందుకు సిద్ధమయ్యారు. ప్రస్తుతం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైన చిత్రం 'అన్బే దయానా'. పారి ఎలవళగన్ హీరోగా నటిస్తున్న ఈ రొమాంటిక్ లవ్ స్టోరీలో రోజా ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో ఆమె హీరో తల్లిగా నటిస్తున్నారు. పెరంబూర్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఈ కథలో రోజా పాత్ర చాలా కీలకంగా ఉంటుందని సమాచారం. ఇటీవల విడుదలైన 'పెరంబూర్ గానా' సాంగ్‌లో రోజా తన పాత రోజులను గుర్తు చేస్తూ వేసిన మాస్ స్టెప్పులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. డాన్స్‌లో తన ఎనర్జీని చూపిస్తూ ఫ్యాన్స్‌ను ఖుషీ చేశారు. కేవలం 'అన్బే దయానా' మాత్రమే కాకుండా, రోజా నటించిన 'లెనిన్ పాండ్యన్' చిత్రం కూడా విడుదలకు సిద్ధంగా ఉంది. ఇటీవల రాధికా శరత్‌కుమార్ 'తాయి కిళవి' చిత్రంతో మంచి సక్సెస్ అందుకోవడంతో, రోజా రీ-ఎంట్రీ సినిమాలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. మిలియన్ డాలర్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339